VASANTH KUMAR
Director
QUALITY SERVICE SINCE 1997
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K, U.S.A, New Zealand)
AAERI MEMBER QEAC No. E334
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
: 91(40) 27628184, 27674037
: victoria.ashoknagar@gmail.com
: //www.victoriaoverseas.com

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 15, పేజీలు - 08

బుధవారం, జూన్ 18, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

NEWS
- Host On Your Domain
- Hosting / Admin Panel
- Page Builder / Social Links
- Responsive Design
- Advertisement Spaces
- Search Engine Optimization
- XML Sitemap
- Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456



## 162 మృతదేహాలకు డీఎన్ఏ నిర్ధారణ

2లో..




## ఇజ్రాయెల్ 'మొసాద్' కేంద్ర కార్యాలయంపై ఇరాన్ బాంబుల మోత

2లో..




## ఎయిరిండియా డ్రీమ్ లైనర్లకు క్లియరెన్స్ ఇచ్చిన డీజీసీఏ

2లో..

# ఏ పని చేయాలన్న అప్పులే

### - ఇదీ తెలంగాణ పరిస్థితి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం అమలు కోసం గణనీయమైన ఆర్థిక వనరులను సమీకరించేందుకు బహిరంగ మార్కెట్ నుంచి రుణాలను సేకరిస్తోంది. ఈ క్రమంలో జూన్ 2025లో రాష్ట్ర ఆర్థిక శాఖ మూడు విడతల్లో మొత్తం రూ.8,500 కోట్ల రుణాలను సమీకరించేందుకు ప్రభుత్వ బాండ్లను వేలం వేసింది. జూన్ 3న రూ.1,500 కోట్లు, జూన్ 10న రూ. 3,000 కోట్లు, జూన్ 17న మరో రూ.4,000 కోట్లను సేకరించేందుకు ఈ బాండ్ల వేలం జరిగింది. ఈ చర్యలు రైతులకు వానాకాలం సాగు కోసం పెట్టుబడి సాయం అందించేందుకు ఉద్దేశించినవి. రైతు భరోసా పథకం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక కార్యక్రమాల్లో ఒకటి. ఇది రైతులకు సాగు కోసం ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి ఆర్థిక భద్రతను నిర్ధారించడానికి రూపొందించబడింది. ఈ పథకం కింద, అర్హత కలిగిన రైతులకు ఎకరానికి ఏటా రూ.12 వేలు అందించబడుతుంది. దీనిని రెండు విడతలుగా (ఎకరానికి రూ.6,000 చొప్పున) చెల్లిస్తారు. 2025 జూన్ 16 నాటికి, 41.25 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.2,349.83 కోట్లు జమ చేయబడ్డాయి. తొమ్మిది రోజుల్లో 70.11 లక్షల మంది రైతులకు రూ.9 వేల కోట్లు అందించే లక్ష్యంతో ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ పథకం ద్వారా, 1.49 కోట్ల ఎకరాలకు ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం భావిస్తోంది.

### ఆర్థిక సవాళ్లు..

రైతు భరోసా పథకం కోసం రూ.8,500 కోట్ల రుణం సమీకరణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడిని పెంచుతోంది. గత ప్రభుత్వం నుంచి రూ.8 లక్షల కోట్ల అప్పుల భారాన్ని వారసత్వంగా పొందినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ అప్పుల

## భాషల ఆధారంగా భారతదేశం విడిపోవడాన్ని భరించలేం

### - ఉపరాష్ట్రపతి ధన్కడ్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ప్రపంచంలోనే అత్యంత ఉత్కృష్టమైన భారతదేశాన్ని భాషల ఆధారంగా విడదీయడాన్ని భరించలేమని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన?డ్ అన్నారు. దేశ భవిష్యత్తు, శ్రేయస్సును పరిగణనలోకి తీసుకుని ఈ భయంకరమైన 'తుఫాన్'ను అధిగమించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు జాతీయ విద్యా విధానం 2020ని అమలు చేయాలని ఉపరాష్ట్రపతి పిలుపునిచ్చారు. ఎందుకంటే ఇది విద్యారంగంలో ఒక 'గేమ్ ఛేంజర్' అవుతుందని, దేశాభివృద్ధిని మరింతగా పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.పుదుచ్చేరి విశ్వవిద్యాలయానికి ఛాన్సలర్గా ఉన్న జగదీప్ ధన్కడ్ ఎవరి పేరు చెప్పకుండా పరోక్ష విమర్శలు చేశారు. దేశంలో కొంత మందికి ఇతర భాషలు అంటే వ్యతిరేకత ఉందని విచారం వ్యక్తం చేశారు. "గత దశాబ్దకాలంలో జరిగిన అసాధారణ అభివృద్ధి ఫలితంగా భారత్ ప్రపంచంలోనే అత్యంత ఆకాంక్షాత్మక దేశంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో మన దేశాన్ని భాష పేరిట ఎలా విభజించగలుగుతాం?" అని ఆయన ప్రశ్నించారు.ప్రపంచంలో ఏ దేశంలో కూడా భారత్లో ఉన్నన్ని భాషలు లేవు. సంస్కృతానికి ప్రపంచ ప్రాముఖ్యత ఉంది. మన దేశంలో

## బనకచర్లపై భగ్గుమంటున్న తెలంగాణ

### - నేడు అఖిలపక్షం భేటీ..
### - ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజెంటేషన్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఈ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీలో చంద్రబాబు ప్రపోజ్ చేసిన అతిపెద్ద ప్రాజెక్టు బనకచర్ల. గోదావరి నీటిని సీమకు తరలించే ఈ ప్రాజెక్టుపై ఏపీ చాలా శ్రద్ధ పెడుతోంది. ఇప్పటికే దాని కోసం కార్పోరేషన్ ఏర్పాటు చేసి ఫండింగ్ ఎలా రాబట్టాలో కూడా రూట్ మ్యాప్ సిద్ధం చేసింది. ఓ వైపు ఏపీ ఈ ప్రాజెక్టుపై చకాచకా పనులు చేస్తుంటే ఇంకోవైపు తెలంగాణ కూడా చాలా వేగంగా మూవ్ అవుతోంది. ప్రాజెక్టుపై అభ్యంతరాలున్నాయని ఇప్పటి వరకూ చెబుతూ వస్తున్న తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరో అడుగు ముందుకేసి అఖిలపక్షాన్ని ఆహ్వానించారు. రేపే అన్ని పక్షాల సమావేశం జరగనుంది.

**-బనకచర్లతో తెలంగాణకు నష్టం-ఉత్తమ్**

బనకచర్ల ప్రాజెక్టుపై చర్చకు ఆహ్వానిస్తూ అన్ని పార్టీల లోక్‌సభ, రాజ్యసభ సభ్యులకు ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖలు పంపారు. బనకచర్ల ప్రతిపాదనకు తమ ప్రభుత్వం అభ్యంతరం చెబుతోందని ఈ విషయాన్ని ఇప్పటికే కేంద్రానికి పలుసార్లు చెప్పామని ఉత్తమ్ తన లేఖలో పేర్కొన్నారు. " ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి బంకచర్ల ప్రాజెక్టును నిర్మించాలని ప్రతిపాదించింది, ఈ ప్రతిపాదనలను భారత ప్రభుత్వ జలశక్తి మంత్రిత్వ శాఖలు ఆర్థిక మంత్రిత్వ శాఖకు సమర్పించింది.

2లో..

## అమరావతి నిర్మాణంలో కీలక ముందడుగు

### - 2 ప్రాజెక్టులకు కేంద్రం గ్రీన్ సిగ్నల్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ తెలిపింది. 2018 నుంచీ పెండింగ్‌లో ఉన్న రెండు కీలక ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం ప్రకటించింది. దీంతో అమరావతి రాజధాని నిర్మాణంలో కీలక ముందడుగు పడిందని హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు సంబంధించి కేంద్ర హెూం వ్యవహారాల సహాయ మంత్రి డా. పెమ్మసాని

2లో..

## అక్టోబరు 2 నాటికి ఏపీలో ప్లాస్టిక్ రహిత నగరాలు

- రాష్ట్రంలో ప్లాస్టిక్ నిర్మూలనకు సీఎం చంద్రబాబు శ్రీకారం
- నాలుగు ప్రధాన నగరాలతో పాటు 17 కార్పొరేషన్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం
- రెండు నెలల్లో సర్క్యులర్ ఎకానమీ తుది పాలసీ రూపకల్పన
- ఏడాదిలోగా మూడు ప్రాంతాల్లో సర్క్యులర్ ఎకానమీ పార్కుల ఏర్పాటు
- వ్యర్థాల నిర్వహణలో ఉత్తమ ప్రతిభకు 'స్వచ్ఛత' అవార్డులు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్యం దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా నగరాలను ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు గట్టి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది అక్టోబర్ 2వ తేదీ నాటికి విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, రాజమండ్రి నగరాలతో పాటు మరో 17 కార్పొరేషన్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని స్పష్టం చేశారు. ప్లాస్టిక్ సంచులకు బదులుగా గుడ్డ సంచుల వినియోగాన్ని విరివిగా ప్రోత్సహించాలని సూచించారు.

### - ప్లాస్టిక్ నిర్మూలనకు పటిష్ట చర్యలు

మంగళవారం సచివాలయంలో సర్క్యులర్ ఎకానమీపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో

2లో..

## టీపీసీసీ చీఫ్‌కు కేటీఆర్ లీగల్ నోటీసులు

### - ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఆరోపణలే ప్రధాన కారణం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం నిత్యం చర్చనీయాంశంగా మారుతోంది. ఈ అంశంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ చేసిన ఆరోపణలపై బీఆర్ఎస్ (భారత్ రాష్ట్ర సమితి) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడుతూ కేటీఆర్ మహేశ్ కుమార్‌గౌడ్‌కు లీగల్ నోటీసులు పంపించారు. ఈ పరిణామం తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ఉద్రిక్తతను పెంచింది. అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధాన్ని మరింత తీవ్రతరం చేసింది.

### - కేటీఆర్ ఆగ్రహం..

తనపై ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు చేసిన మహేశ్ కుమార్‌గౌడ్‌కు

2లో..

## తెలంగాణలో సమగ్ర గోసంరక్షణకు శ్రీకారం

- రాష్ట్రంలో సమగ్ర గోసంరక్షణ విధానం రూపకల్పన
- వివిధ రాష్ట్రాల పద్ధతుల అధ్యయనానికి త్రిసభ్య కమిటీ
- నాలుగు ప్రాంతాల్లో అధునాతన గోశాలల నిర్మాణం
- కోడెల సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచన
- గోసంరక్షణకు నిధుల కొరత ఉండదని సీఎం భరోసా



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో గోవులను సంరక్షించేందుకు సమగ్రమైన విధానాన్ని రూపొందించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందు కోసం ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న పద్ధతులను క్షుణ్ణంగా పరిశీలించేందుకు ముగ్గురు కీలక అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. మన సంస్కృతిలో గోవులకు ఉన్న విశిష్ట స్థానాన్ని, భక్తుల మనోభావాలను గౌరవిస్తూ, గోసంరక్షణే

2లో..

## బీసీ రిజర్వేషన్లు ఇస్తేనే స్థానిక ఎన్నికలు

### - జూలై 17న రైల్ రోకోకు కవిత పిలుపు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ జాగృతిని బలోపేతం చేస్తున్న కవిత ముందుగా బీసీ రిజర్వేషన్ల కోసం ఉద్యమం ప్రారంభించాలని నిర్ణయించారు. జూలై 17న రాష్ట్ర వ్యాప్తంగా రైల్ రోకో కార్యక్రమానికి పిలుపునిచ్చారు. మెదక్‌లో బీసీ సంఘాలతో సమావేశమైన కవిత కీలక ప్రకటన చేశారు. బీసీ రిజర్వేషన్లపై బిల్లు ఆమోదానికి కేంద్రంపై ఒత్తిడి తీవ్ర తరం చేయాలని నిర్ణయించారు. అన్ని బీసీ సంఘాల నాయకులను కలుపుకొని రైల్ రోకో చేస్తామని ఢిల్లీ పాలకులకు తెలంగాణ బీసీల పౌరుషాన్ని చాటుతామని కవిత ప్రకటించారు. ఢిల్లీ పాలనలకు సెగ తాకేలా రైల్ రోకో ఉంటుందని 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికలు నిర్వహించనివ్వబోమని కవిత స్పష్టం చేశారు. 42 రిజర్వేషన్లు ఇవ్వకుండా కాంగ్రెస్ కుట్ర చేస్తుందని బీసీ విద్యార్థులు, మహిళలు ఈ ఉద్యమంలో పెద్ద ఎత్తున కలిసిరావాలని పిలుపునిచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తోందని తెలంగాణ జాగృతి, యూపీఎఫ్ ఒత్తిడితోనూ అసెంబ్లీలో ప్రభుత్వం మూడు బీసీ బిల్లులు పెట్టిందని గుర్తు చేశారు. వార్డు మెంబర్, సర్పంచ్ లు కాని అనేక కులాలు బీసీల్లో ఉన్నాయని అసెంబ్లీ గడప తొక్కని అనేక కులాలు ఉన్నాయని గుర్తు చేశారు.

2లో..

## హైదరాబాద్ వరద ముంపుపై హైడ్రా సరికొత్త వ్యూహం

### - క్షణాల్లో రంగంలోకి స్పెషల్ టీమ్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతూ, విస్తరిస్తున్న నగరాల్లో హైదార్బాబాద్ అగ్రస్దానంలో నిలుస్తోంది. ఇంతటి మహానగరానికి మాత్రం వర్షం పడితే వణుకు తప్పడంలేదు. చినుకు పడితే చాలు రోడ్లు చిత్తడైపోతున్నాయి. డ్రైనేజ్ లు ఉప్పొంగుతూ ప్రధాన రహదారులను సైతం చెరువులుగా మార్చేస్తున్నాయి. ఓ గంట వాన పడితే నగరం అతలాకుతలమవుతోంది. వర్షాకాలంలో రోజూ వర్షాలు పడుతుంటే , భాగ్యనగరం దుస్థితి చెప్పనక్కర్లేదు. అనేక కాలనీలలో ఇళ్లలోకి వరద నీరు చేరడం,

2లో..

HYDRAA

## ఏడాదిలోనే మెరుగైన ఫలితాలు.. ఇది మంచి పరిణామం

- ప్రణాళిక శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అభివృద్ధి సూచికలు, గ్రోత్ డ్రైవర్స్ పై చర్చ
- వివిధ అంశాలపై ముఖ్యమంత్రి దిశా నిర్దేశం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగయ్యేలా అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ప్రణాళిక శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, జీఎస్డీపీ అంచనాలు, అభివృద్ధి సూచికలు,

2లో..

# 162 మృతదేహాలకు డీఎన్ఏ నిర్ధారణ

అహ్మదాబాద్ (ప్రశ్న న్యూస్) గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో మరణించిన వారిలో 162 మంది డీఎన్ఏ నమూనాలు వారి కుటుంబ సభ్యులతో సరిపోలినట్లు అధికారులు మంగళవారం నాడు ధృవీకరించారు. ఇప్పటివరకు 120 మంది మృతదేహాలను వారి ఆత్మీయులకు అప్పగించినట్లు వారు తెలిపారు. ఈ ఘటన యావత్ దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.జూన్ 12న సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలకే లండన్ వెళుతున్న బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం సమీపంలోని ఒక హాస్టల్ కాంప్లెక్స్‌పై కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీతో సహా 241 మంది ప్రయాణికులు, సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. విమానంలో మొత్తం 242 మంది ఉండగా, విశ్వాస్ అనే ఒకే ఒక ప్రయాణికుడు ప్రాణాలతో బయటపడ్డారు.ఈ ప్రమాదంలో బీజే మెడికల్ కాలేజీకి చెందిన నలుగురు విద్యార్థులు కూడా మరణించారని, ఆ సంఖ్యలో ఎటువంటి మార్పు లేదని అహ్మదాబాద్ సివిల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ రాకేష్ జోషి ధృవీకరించారు. ప్రాణాలతో బయటపడిన విశ్వాస్ ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని, ఆయన నెమ్మదిగా కోలుకుంటున్నారని జోషి తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ అంత్యక్రియలు సోమవారం రాజ్‌కోట్‌లో పూర్తి ప్రభుత్వ లాంఛనాలతో జరిగాయి. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్, ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ వంటి ప్రముఖ రాజకీయ నాయకుల సమక్షంలో ఆయన కుమారుడు రుషభ్ రూపానీ అంతిమ సంస్కారాలు నిర్వహించారు. మిగిలిన మృతదేహాల గుర్తింపు ప్రక్రియ, వాటిని కుటుంబ సభ్యులకు అప్పగించే కార్యక్రమం కొనసాగుతోందని అధికారులు తెలిపారు.

# ఇజ్రాయెల్ 'మొసాద్' కేంద్ర కార్యాలయంపై ఇరాన్ బాంబుల మోత

ఇజ్రాయెల్ (ప్రశ్న న్యూస్) ఇరాన్, ఇజ్రాయెల్ దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రస్థాయికి చేరుకున్నాయి. ఇజ్రాయెల్ అణుకేంద్రాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తుండగా, ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌లోని కీలక ప్రాంతాలపై క్షిపణులతో విరుచుకుపడుతోంది. ఇజ్రాయెల్ గూఢచార సంస్థ మొసాద్ కేంద్ర కార్యాలయంపై ఇరాన్ బాంబులతో దాడి చేసినట్లు ఇరాన్ మీడియా వర్గాలు వెల్లడించాయి. అత్యంత కచ్చితత్వంతో ఈ దాడి జరిగిందని సదరు మీడియా పేర్కొంది. అంతేకాకుండా, గ్లిలాట్‌లోని ఇజ్రాయెల్ మిలటరీ ఇంటెలిజెన్స్ కాంప్లెక్స్‌ను కూడా క్షిపణితో లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపింది.ఇజ్రాయెల్ దాడుల వెనుక మొసాద్ సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని ఇరాన్ ఆరోపిస్తోంది. ఇరాన్‌లోని అణు స్థావరాల వివరాలు, కీలక శాస్త్రవేత్తలు, అధికారుల నివాసాల సమాచారాన్ని మొసాద్ ఇజ్రాయెల్‌కు చేరవేసిందని చెబుతున్నారు. ఇరాన్‌లోకి భారీగా డ్రోన్లను తరలించి ఇజ్రాయెల్ చేపట్టిన కోవర్ట్ ఆపరేషన్ వెనుక కూడా మొసాద్ హస్తం ఉందని ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలోనే మొసాద్ ప్రధాన కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకుని ఇరాన్ ఈ దాడికి పాల్పడింది. రాత్రి సమయాల్లోనే ఇరాన్ ఈ క్షిపణి దాడులు నిర్వహిస్తోంది. ఒకవైపు దాడులు కొనసాగిస్తూనే, మరోవైపు చర్చలకు సిద్ధంగా ఉన్నామంటూ ఇరాన్ మధ్యవర్తుల ద్వారా ఇజ్రాయెల్, అమెరికాలకు సంకేతాలు పంపుతోంది. అయితే, దాడులను మాత్రం ఆపడం లేదు. ఇరు దేశాల మధ్య నెలకొన్న ఈ యుద్ధ వాతావరణంపై ప్రపంచ దేశాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ పరిణామాలు ఎక్కడికి దారితీస్తాయోనన్న భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# ఎయిరిండియా డ్రీమ్ లైనర్లకు క్లియరెన్స్ ఇచ్చిన డీజీసీఏ

**- నిర్వహణ లోపాలున్నాయని స్పష్టీకరణ**

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానాల్లో తరచూ తలెత్తుతున్న సాంకేతిక సమస్యలు, కొన్ని సర్వీసుల రద్దు, అంతరాయాల నేపథ్యంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) ప్రత్యేక దృష్టి సారించింది. ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ అధికారులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి, ముఖ్యంగా సుదూర మార్గాలకు వెన్నెముకగా ఉన్న ఈ విమానాల నిర్వహణ సామర్థ్యంపై సమీక్షించింది."మొత్తం 24 బోయింగ్ 787 విమానాలకు అవసరమైన భద్రతా తనిఖీలు నిర్వహించాం. అవన్నీ ప్రస్తుత విమానయాన భద్రతా ప్రమాణాలకు అనుగుణంగానే ఉన్నట్లు తేలింది" అని డీజీసీఏ ఒక ప్రకటనలో తెలిపింది. దీంతో ప్రయాణికుల భద్రత విషయంలో పెద్దగా ఆందోళనలు లేవని స్పష్టమైంది. అయితే, విమానాల నిర్వహణకు సంబంధించి కొన్ని కీలక లోపాలను డీజీసీఏ గుర్తించింది. ముఖ్యంగా విడిభాగాల లభ్యతలో కొరత, అలాగే ఇంజనీరింగ్, గ్రౌండ్ హ్యాండ్లింగ్ మరియు ఆపరేషన్స్ విభాగాల మధ్య అంతర్గత సమన్వయ లోపాలను ఎత్తి చూపింది. ఈ సమస్యలను తక్షణమే సరిదిద్దుకోవాలని, తద్వారా విమాన ప్రయాణాల్లో జాప్యాలను తగ్గించి, సేవల విశ్వసనీయతను మెరుగుపరచాలని ఎయిర్ ఇండియాకు డీజీసీఏ సూచించింది. టాటా గ్రూప్ ఆధ్వర్యంలో ఎయిర్ ఇండియా పునరుజ్జీవన వ్యూహంలో భాగంగా అంతర్జాతీయ కార్యకలాపాలను విస్తరిస్తోంది. యూరప్, ఉత్తర అమెరికా వంటి కీలక మార్గాల్లో సేవలందిస్తున్న డ్రీమ్‌లైనర్ విమానాలు సంస్థ లక్ష్యాలకు చాలా కీలకం. కోవిడ్ అనంతర ప్రయాణాల రద్దీ నేపథ్యంలో, ఈ విమానాలు నిరంతరాయంగా పనిచేసేలా చూడటం ఎయిర్‌లైన్‌కు అత్యంత అవసరమని, నిర్వహణలో స్థిరత్వాన్ని కాపాడుకోవాలని డీజీసీఏ స్పష్టం చేసింది.

# ఏడాదిలోనే మెరుగైన ఫలితాలు.. ఇది మంచి పరిణామం

గ్రోత్ డ్రైవర్స్ వంటి అంశాలపై చంద్రబాబు అధికారులతో చర్చించారు. ఈ సమీక్షలో ప్రణాళిక శాఖ దృష్టి సారించాల్సిన వివిధ అంశాలపై ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. సంక్షేమానికి వనరులు లభ్యత పెరిగేలా ప్రణాళికలు రూపొందించాలని, ఆర్థిక సుస్థిరత కోసం సేవల రంగంపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, సేవలపై విభిన్న మార్గాల్లో ప్రజాభిప్రాయ సేకరణ జరపాలని అన్నారు. తలసరి ఆదాయంలో ఏడాదిలోనే మెరుగైన ఫలితాలు మంచి పరిణామం అని చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ శాఖలకు మార్గ నిర్దేశం చేయడంలో ప్రణాళిక విభాగం కీలక పాత్ర పోషించాలని అభిప్రాయపడ్డారు.గతానికంటే ఎక్కువగా ప్రణాళిక శాఖకు తాను ప్రాధాన్యమిస్తున్నట్టు చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రతి శాఖ మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రణాళిక శాఖే బాధ్యత తీసుకోవాలన్నారు. రుణ భారం తగ్గించుకోవడం, సంక్షేమానికి వనరులు సమకూర్చుకోవడం వంటివి అత్యంత కీలక అంశాలని చంద్రబాబు వివరించారు. వనరుల సమీకరణలో రాష్ట్ర సొంత ఆదాయం, కేంద్రం నుంచి వచ్చే నిధులతో పాటు కొత్త మార్గాలను అన్వేషించాలని సూచించారు. పెట్టుబడులను ఆకర్షించే విషయంలో ఏపీ బ్రాండ్ ప్రమోషన్ నిరంతరం జరగాలని స్పష్టం చేశారు. ఇప్పటికే 25 కెబినెట్ సమావేశాలు, 6 ఎస్ఐబీపీ సమావేశాలు నిర్వహించి.. పెద్ద ఎత్తున పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చామని గుర్తు చేశారు. ఇక్కడితో ఆగకుండా.. ఆ ప్రాజెక్టులు కార్యరూపం దాల్చేలా చూస్తున్నామన్నారు.

**- సాంకేతికతతో సమాచార విశ్లేషణ**

కచ్చితమైన ప్రణాళికలతో రాష్ట్ర సమగ్రాభివృద్ధికి పని చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో తలసరి ఆదాయం లెక్కల్లో జాతీయ స్థాయికి మించి ఏపీ పురోగతిని సాధించిందని అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి జాతీయ స్థాయిలో తలసరి ఆదాయం 8.7 శాతం మేర పెరిగితే.. ఏపీ 11.89 శాతం మేర పురోగతి నమోదు చేసిందని అధికారులు వెల్లడించారు. రాష్ట్రం ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేందుకు అవసరమైన డేటా అనలిటిక్స్ కోసం టెక్నాలజీని వినియోగించుకోవాలన్నారు. రాష్ట్ర, జిల్లా, మండలాలతో పాటు గ్రామ స్థాయిలో కూడా కీ-పెర్ఫామెన్స్ ఇండికేటర్లు పెడితే.. క్షేత్ర స్థాయి నుంచి పోటీతత్వం పెరుగుతుందన్నారు. 2028-29 నాటికి 15 శాతం వృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**- అభివృద్ధి సూచికలే కీలకం**

నెలవారీ అభివృద్ధి సూచికల ద్వారా ఎప్పటికప్పుడు పనితీరును సమీక్షించుకునే అవకాశం ఉంటుందని సీఎం చంద్రబాబు సూచించారు. దీని వల్ల ఎప్పుడైనా లోటుపాట్లు ఉంటే తక్షణం సవరించుకునే అవకాశం ఉంటుందన్నారు. రిజర్వాయర్లు, నేలలో తేమ శాతం, భూగర్భ జలాల వివరాలు వంటివి నమోదు చేసి వివరాలు తీసుకునే బాధ్యతను ప్రణాళిక శాఖ తీసుకోవాలన్నారు. వ్యవసాయం, ఉద్యాన పంటల్లో గ్రాస్ వాల్యూ ఎడిషన్ తో పాటు సేవల రంగంలో పెట్టుబడులు పెరిగేలా కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. విద్యుత్ కొనుగోలు ధరలు తగ్గించేందుకు ఎలాంటి ప్రత్యామ్నాయాలు ఉన్నాయనే అంశాన్ని పరిశీలించాలని సీఎం చంద్రబాబు సూచించారు. పీ-4లో బంగారు కుటుంబాలు-మార్గదర్శుల మధ్య సమన్వయం చేసుకునే ప్రక్రియను ఆగస్టు 15వ తేదీలోగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# భాషల ఆధారంగా భారతదేశం విడిపోవడాన్ని భరించలేం

పాలీ, ప్రాకృతం, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, ఒడియా, మరాఠీ, బెంగాలీ, అస్సామీ అనే 11 శాస్త్రీయ భాషలు ఉన్నాయి. "పార్లమెంట్లో సభ్యులు 22 భాషల్లో ప్రసంగించడానికి అనుమతిస్తారు. మన భాషలు దేశ సమగ్రతను సూచిస్తాయి. సనాతన ధర్మం ఒకే ఉన్నత లక్ష్యం కోసం కలిసి పనిచేయడానికి బోధిస్తుంది" అని జగదీప్ ధన?డ్ అన్నారు. 'మన దేశ గమ్యస్థానాన్ని చూడండి. భవిష్యత్తు పరిగణనలోకి తీసుకోండి. భాషల పేరిట దేశాన్ని విడదీయాలనే వాదనను అధిగమించండి' అని ఆయన కోరారు.'జాతీయ విద్యావిధానం ప్రపంచంలోనే అత్యుత్తమ విధానం. ఇది విద్యార్థులు తమ ప్రతిభను, సామర్థ్యాన్ని పూర్తిగా ఉపయోగించుకోవడానికి, ఒకటి కంటే ఎక్కువ కోర్సులు నేర్చుకోవడానికి, సమయాన్ని సద్వినియోగం చేసుకోవడానికి అవకాశాన్ని అందిస్తుంది' అని ఆయన అన్నారు. రాజ్యాంగ నిర్మాతలు భాషల విషయంలో రాజకీయ ఘర్షణలు అవసరం లేకుండా విధానాన్ని రూపొందించారు. ఇందులో ఎలాంటి గందరగోళం లేదని అందరూ గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు.

# టీపీసీసీ చీఫ్‌కు కేటీఆర్ లీగల్ నోటీసులు

కేటీఆర్ గట్టి హెచ్చరిక పంపారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో చేతకాని కాంగ్రెస్ సర్కార్ తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని తెరపైకి తెచ్చి రాద్ధాంతం చేస్తోందని కేటీఆర్ తీవ్రంగా ఆరోపించారు. ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండా.. తమపై, తమ పార్టీ నాయకులపై ఇలాంటి దిగజారుడు వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని ఆయన ధ్వజమెత్తారు. మహేశ్ కుమార్‌గౌడ్ వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో న్యాయపరమైన చర్యలు తప్పవని లీగల్ నోటీసు ద్వారా స్పష్టం చేశారు. ఒకవైపు కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ పాత పాలనలో జరిగిన అవకతవకలపై దర్యాప్తులు ముమ్మరం చేస్తున్న తరుణంలో కేటీఆర్ నుంచి వచ్చిన ఈ చట్టపరమైన చర్య రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించింది. ఇది తమపై జరుగుతున్న ప్రతీకార రాజకీయాలను ఎదుర్కోవడానికి బీఆర్ఎస్ సిద్ధంగా ఉందని సంకేతం ఇస్తుంది.

**- ఫోన్ ట్యాపింగ్..**

తెలంగాణ రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు కొత్తేమీ కాదు. గత ప్రభుత్వ హయాంలో కూడా ప్రతిపక్ష నాయకుల ఫోన్లు ట్యాప్ చేయబడ్డాయని తీవ్రమైన విమర్శలు వచ్చాయి. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ వ్యవహారంపై మరింత లోతైన దర్యాప్తుకు ఆదేశించింది. దీనిలో భాగంగా పలువురు పోలీసు అధికారులు, ఇతర కీలక వ్యక్తులు అరెస్ట్ చేయబడ్డారు. ఈ నేపథ్యంలో అధికారంలో లేని బీఆర్ఎస్ పార్టీ నాయకులపై ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు రావడం, కేటీఆర్ స్వయంగా స్పందించి లీగల్ నోటీసు ఇవ్వడం రాజకీయంగా ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇలాంటి ఆరోపణలు ప్రజాస్వామ్యంలో పౌరుల గోప్యత, రాజకీయ నాయకుల వ్యక్తిగత హక్కులకు సంబంధించిన తీవ్రమైన అంశాలు కాబట్టి, వాటిని నిరూపించాల్సిన బాధ్యత ఆరోపణలు చేసిన వారిపై ఉంటుందని న్యాయ నిపుణులు పేర్కొంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి ఆరు గ్యారెంటీల అమలుపై ప్రజల్లో అంచనాలు పెరిగాయి. ఈ గ్యారెంటీలను అమలు చేయడంలో జాప్యం జరుగుతోందని బీఆర్ఎస్ పార్టీ తరచుగా విమర్శిస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులు గత ప్రభుత్వ అవినీతి, అక్రమాలను తెరపైకి తెచ్చి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. మహేశ్ కుమార్‌గౌడ్ వ్యాఖ్యలు ఈ రాజకీయ యుద్ధంలో ఒక భాగంగానే చూడాలి. బీఆర్ఎస్ పార్టీ తమ నాయకులపై వస్తున్న ఆరోపణలను రాజకీయ ప్రేరేపితంగా, తమ ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నంగా భావిస్తోంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు ఇలాంటి తీవ్రమైన ఆరోపణలు, ప్రతి ఆరోపణలు రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కిస్తున్నాయి.

# తెలంగాణలో సమగ్ర గోసంరక్షణకు శ్రీకారం

ప్రధాన లక్ష్యంగా ఈ పాలసీ ఉండాలని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గోసంరక్షణ అంశంపై ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సరైన వసతి, స్థలం లేకపోవడం వంటి కారణాలతో గోవులు తరచూ మృత్యువాత పడుతుండటం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని నివారించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.

గోసంరక్షణ విధాన రూపకల్పన కోసం పశుసంవర్ధకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సవ్యసాచి ఘోష్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావులతో కూడిన కమిటీని నియమించారు. ఈ కమిటీ ఇతర రాష్ట్రాల్లోని గోసంరక్షణ విధానాలను అధ్యయనం చేసి, మన రాష్ట్రానికి అనువైన సూచనలతో నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. తొలిదశలో భాగంగా రాష్ట్రంలోని నాలుగు కీలక ప్రాంతాల్లో అన్ని హంగులతో కూడిన ఆధునిక గోశాలలను నిర్మించాలని ముఖ్యమంత్రి సూచించారు. వేములవాడ, యాదగిరిగుట్ట, హైదరాబాద్ నగర శివారులోని ఎనికేపల్లి, పశు విశ్వవిద్యాలయం సమీపంలో విశాలమైన ప్రాంగణాల్లో ఈ గోశాలలను ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా వేములవాడ సమీపంలో కనీసం వంద ఎకరాల విస్తీర్ణంలో గోశాల ఉండాలని ఆయన స్పష్టం చేశారు. భక్తులు మొక్కుబడిగా సమర్పించే కోడెలను కూడా ప్రత్యేక శ్రద్ధతో సంరక్షించాలని తెలిపారు. గోసంరక్షణ కోసం ఎంత ఖర్చయినా ప్రభుత్వం వెనుకాడబోదని సీఎం హామీ ఇచ్చారు.

# బీసీ రిజర్వేషన్లు ఇస్తేనే స్థానిక ఎన్నికలు

రాజకీయ అవకాశాల్లో బీసీ మహిళల పరిస్థితి మరింత దారుణంగా ఉందన్నారు. మహిళా రిజర్వేషన్లలో బీసీలకు ఉప కోటా ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. జాగృతి రాజకీయ వేదిక కాదు ఇది మానవ హక్కులు, సామాజిక హక్కులు వేదికన్నారు.

సమాజంలో 56 శాతం జనాభాకు సంబంధించి హక్కులు కోరుతుంటే అవి మానవ హక్కులు కావా అని ప్రశ్నించారు.ఇప్పుడు మాట్లాడాల్సిన సందర్భం వచ్చింది కాబట్టి అందరూ కలిసికట్టుగా హక్కుల కోసం పోరాటం చేయాలని సరైన సమయంలో జాగృతి మాట్లాడింది కాబట్టి అసెంబ్లీలో మూడు బిల్లులు వచ్చాయన్నారు. అదే స్ఫూర్తితో బీసీ బిల్లులను కేంద్రం ఆమోదించేలా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని ఢిల్లీకి బిల్లు పంపించి కాంగ్రెస్ ప్రభుత్వం చేతులుదులుపుకుందని మండిపడ్డారు. మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు బీసీ బిల్లు గురించి ఒక్క రోజు కూడా మాట్లాడలేదు రఘునందన్ రావు బీసీల కోసం ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బీసీ బిల్లును ఎందుకు ఆమోదించడం లేదని ప్రతీ ఒక్కరు రఘునందన్ రావును ప్రశ్నించాలన్నారు. కులగణన వివరాలను కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీల వారీగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రౌండ్ టేబుల్ సమావేశానికి రానివ్వకుండా బీసీ నాయకులను మెదక్ లో కొంత మంది బెదిరించే ప్రయత్నం చేశారు దీన్న బట్టే వాళ్లు భయపడుతున్నారని అర్థమవుతోందని విమర్శించారు. కవిత నేరుగా రైల్ రోకో పేరుతో ఉద్యమం ప్రకటించడంతో ఇక తన రాజకీయ కార్యాచరణను కవిత ప్రారంభించినట్లయిందన్న అభిప్రాయం వినిపిస్తోంది. బీసీ రిజర్వేషన్ల అంశం ద్వారా జాగృతికి గట్టి బేస్ ఏర్పాటు చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారని భావిస్తున్నారు.

# అమరావతి నిర్మాణంలో కీలక ముందడుగు

చంద్రశేఖర్ అధికారికంగా వెల్లడించారు. కేంద్రం ఆమోదం పొందిన ప్రాజెక్టుల్లో జనరల్ పూల్ రెసిడెన్షియల్ అకామడేషన్ క్వార్టర్స్ నిర్మాణం - రూ. 1,329 కోట్లు వ్యయం, కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ భవనం నిర్మాణం - రూ. 1,458 కోట్లు వ్యయం ఉన్నాయి. ఈ రెండు ప్రాజెక్టులకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధికారిక ఆమోదం తెలిపారు. ఈ ఆమోదం అమరావతిని ఒక పరిపాలనా కేంద్రంగా అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయడానికి కీలకంగా నిలవనుందని కూటమి నేతలు అభిప్రాయపడుతున్నారు.

డా. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి కోసం ఇది మరో మెట్టు అని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు అమలైతే అమరావతిలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు స్థిర నివాస ఏర్పాటుకు ఉపయోగపడుతుంది. కామన్ సెక్రటేరియట్ భవనం ద్వారా కేంద్ర-రాష్ట్ర పరిపాలనా వ్యవస్థల సమన్వయం మెరుగవుతుందని భావిస్తున్నారు. అలానే అమరావతి నగర అభివృద్ధికి మరింత బలం చేకూరనుందని అంటున్నారు.

ఈ రెండు ప్రాజెక్టుల తర్వాత కూడా, రెవెన్యూ టవర్స్, హైకోర్టు భవనం, శాసన మండలి భవనం, ఇంటిగ్రేటెడ్ ట్రాన్సిట్ హబ్, ఇంటర్నేషనల్ కాన్వెన్షన్ సెంటర్ వంటి అనేక కీలక నిర్మాణాలకు కేంద్రం నుంచి మద్దతు ఆశిస్తున్నట్లు సమాచారం. 2018లో తెలుగుదేశం ప్రభుత్వం ఈ ప్రాజెక్టులను ప్రతిపాదించినప్పటికీ.. వైసీపీ హయాంలో అమరావతి నిర్మాణం ఆగిపోయింది. అయితే ఇప్పుడు ఎన్డీయే కూటమి తిరిగి అధికారంలోకి వచ్చిన అనంతరం, అమరావతికి కొత్త ఊపును ఇస్తూ ఈ ప్రాజెక్టులు మళ్లీ పునఃప్రారంభమవుతున్నాయి.


# 162 మృతదేహాలకు డీఎన్ఏ నిర్ధారణ

అహ్మదాబాద్ (ప్రశ్న న్యూస్) గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో మరణించిన వారిలో 162 మంది డీఎన్ఏ నమూనాలు వారి కుటుంబ సభ్యులతో సరిపోలినట్లు అధికారులు మంగళవారం నాడు ధృవీకరించారు. ఇప్పటివరకు 120 మంది మృతదేహాలను వారి ఆత్మీయులకు అప్పగించినట్లు వారు తెలిపారు. ఈ ఘటన యావత్ దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.జూన్ 12న సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలకే లండన్ వెళుతున్న బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం సమీపంలోని ఒక హాస్టల్ కాంప్లెక్స్‌పై కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీతో సహా 241 మంది ప్రయాణికులు, సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. విమానంలో మొత్తం 242 మంది ఉండగా, విశ్వాస్ అనే ఒకే ఒక ప్రయాణికుడు ప్రాణాలతో బయటపడ్డారు.ం

ఈ ప్రమాదంలో బీజే మెడికల్ కాలేజీకి చెందిన నలుగురు విద్యార్థులు కూడా మరణించారని, ఆ సంఖ్యలో ఎటువంటి మార్పు లేదని అహ్మదాబాద్ సివిల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ రాకేష్ జోషి ధృవీకరించారు. ప్రాణాలతో బయటపడిన విశ్వాస్ ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని, ఆయన నెమ్మదిగా కోలుకుంటున్నారని జోషి తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ అంత్యక్రియలు సోమవారం రాజ్‌కోట్‌లో పూర్తి ప్రభుత్వ లాంఛనాలతో జరిగాయి. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్, ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ వంటి ప్రముఖ రాజకీయ నాయకుల సమక్షంలో ఆయన కుమారుడు రుషభ్ రూపానీ అంతిమ సంస్కారాలు నిర్వహించారు. మిగిలిన మృతదేహాల గుర్తింపు ప్రక్రియ, వాటిని కుటుంబ సభ్యులకు అప్పగించే కార్యక్రమం కొనసాగుతోందని అధికారులు తెలిపారు.ం

# ఇజ్రాయెల్ 'మొసాద్' కేంద్ర కార్యాలయంపై ఇరాన్ బాంబుల మోత

ఇజ్రాయెల్ (ప్రశ్న న్యూస్) ఇరాన్, ఇజ్రాయెల్ దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రస్థాయికి చేరుకున్నాయి. ఇజ్రాయెల్ అణుకేంద్రాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తుండగా, ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌లోని కీలక ప్రాంతాలపై క్షిపణులతో విరుచుకుపడుతోంది. ఇజ్రాయెల్ గూఢచార సంస్థ మొసాద్ కేంద్ర కార్యాలయంపై ఇరాన్ బాంబులతో దాడి చేసినట్లు ఇరాన్ మీడియా వర్గాలు వెల్లడించాయి. అత్యంత కచ్చితత్వంతో ఈ దాడి జరిగిందని సదరు మీడియా పేర్కొంది. అంతేకాకుండా, గ్లిలాట్‌లోని ఇజ్రాయెల్ మిలటరీ ఇంటెలిజెన్స్ కాంప్లెక్స్‌ను కూడా క్షిపణితో లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపింది.ఇజ్రాయెల్ దాడుల వెనుక మొసాద్ సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని ఇరాన్ ఆరోపిస్తోంది. ఇరాన్‌లోని అణు స్థావరాల వివరాలు, కీలక శాస్త్రవేత్తలు, అధికారుల నివాసాల సమాచారాన్ని మొసాద్ ఇజ్రాయెల్‌కు చేరవేసిందని చెబుతున్నారు. ఇరాన్‌లోకి భారీగా డ్రోన్లను తరలించి ఇజ్రాయెల్ చేపట్టిన కోవర్ట్ ఆపరేషన్ వెనుక కూడా మొసాద్ హస్తం ఉందని ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలోనే మొసాద్ ప్రధాన కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకుని ఇరాన్ ఈ దాడికి పాల్పడింది. రాత్రి సమయాల్లోనే ఇరాన్ ఈ క్షిపణి దాడులు నిర్వహిస్తోంది. ఒకవైపు దాడులు కొనసాగిస్తూనే, మరోవైపు చర్చలకు సిద్ధంగా ఉన్నామంటూ ఇరాన్ మధ్యవర్తుల ద్వారా ఇజ్రాయెల్, అమెరికాలకు సంకేతాలు పంపుతోంది. అయితే, దాడులను మాత్రం ఆపడం లేదు. ఇరు దేశాల మధ్య నెలకొన్న ఈ యుద్ధ వాతావరణంపై ప్రపంచ దేశాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ పరిణామాలు ఎక్కడికి దారితీస్తాయోనన్న భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# ఎయిరిండియా డ్రీమ్ లైనర్లకు క్లియరెన్స్ ఇచ్చిన డీజీసీఏ

**- నిర్వహణ లోపాలున్నాయని స్పష్టీకరణ**

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానాల్లో తరచూ తలెత్తుతున్న సాంకేతిక సమస్యలు, కొన్ని సర్వీసుల రద్దు, అంతరాయాల నేపథ్యంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) ప్రత్యేక దృష్టి సారించింది. ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ అధికారులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి, ముఖ్యంగా సుదూర మార్గాలకు వెన్నెముకగా ఉన్న ఈ విమానాల నిర్వహణ సామర్థ్యంపై సమీక్షించింది."మొత్తం 24 బోయింగ్ 787 విమానాలకు అవసరమైన భద్రతా తనిఖీలు నిర్వహించాం. అవన్నీ ప్రస్తుత విమానయాన భద్రతా ప్రమాణాలకు అనుగుణంగానే ఉన్నట్లు తేలింది" అని డీజీసీఏ ఒక ప్రకటనలో తెలిపింది. దీంతో ప్రయాణికుల భద్రత విషయంలో పెద్దగా ఆందోళనలు లేవని స్పష్టమైంది. అయితే, విమానాల నిర్వహణకు సంబంధించి కొన్ని కీలక లోపాలను డీజీసీఏ గుర్తించింది. ముఖ్యంగా విడిభాగాల లభ్యతలో కొరత, అలాగే ఇంజనీరింగ్, గ్రౌండ్ హ్యాండ్లింగ్ మరియు ఆపరేషన్స్ విభాగాల మధ్య అంతర్గత సమన్వయ లోపాలను ఎత్తి చూపింది. ఈ సమస్యలను తక్షణమే సరిదిద్దుకోవాలని, తద్వారా విమాన ప్రయాణాల్లో జాప్యాలను తగ్గించి, సేవల విశ్వసనీయతను మెరుగుపరచాలని ఎయిర్ ఇండియాకు డీజీసీఏ సూచించింది. టాటా గ్రూప్ ఆధ్వర్యంలో ఎయిర్ ఇండియా పునరుజ్జీవన వ్యూహంలో భాగంగా అంతర్జాతీయ కార్యకలాపాలను విస్తరిస్తోంది. యూరప్, ఉత్తర అమెరికా వంటి కీలక మార్గాల్లో సేవలందిస్తున్న డ్రీమ్‌లైనర్ విమానాలు సంస్థ లక్ష్యాలకు చాలా కీలకం. కోవిడ్ అనంతర ప్రయాణాల రద్దీ నేపథ్యంలో, ఈ విమానాలు నిరంతరాయంగా పనిచేసేలా చూడటం ఎయిర్‌లైన్‌కు అత్యంత అవసరమని, నిర్వహణలో స్థిరత్వాన్ని కాపాడుకోవాలని డీజీసీఏ స్పష్టం చేసింది.


# ఏ పని చేయాలన్న అప్పులే

భారం మధ్య, కొత్త రుణాల ద్వారా నిధుల సమీకరణ రాష్ట్ర ఆర్థిక శాఖకు సవాలుగా మారింది. జూన్ 2025లో జారీ చేసిన బాండ్లు రాష్ట్ర ఖజానాకు గణనీయమైన నిధులను అందించినప్పటికీ, ఈ రుణాల వడ్డీ చెల్లింపులు భవిష్యత్తులో ఆర్థిక ఒత్తిడిని మరింత పెంచే అవకాశం ఉంది. రాష్ట్ర ఆర్థిక శాఖ ఈ బాండ్లను బహిరంగ మార్కెట్లో విక్రయించడం ద్వారా నిధులను సమీకరిస్తోంది, అయితే ఈ రుణాల దీర్ఘకాలిక ప్రభావం రాష్ట్ర ఆర్థిక స్థిరత్వంపై ఆధారపడి ఉంటుంది. రైతు భరోసా నిధుల కోసం రూ.15 వేల కోట్లకు పైగా అవసరమని అంచనా. ఈ రుణాలు తాత్కాలిక ఊరటనిచ్చినప్పటికీ, దీర్ఘకాలిక ఆర్థిక వ్యూహం అవసరమని విశ్లేషకులు సూచిస్తున్నారు.

### రాజకీయ సందర్భం, విమర్శలు

రైతు భరోసా నిధుల సమీకరణ, విడుదలలో వేగం తెలంగాణ ప్రభుత్వం రైతుల అసంతృప్తిని తగ్గించేందుకు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు రాజకీయ గుడ్విల్ సంపాదించేందుకు ఉద్దేశించినవిగా భావించబడుతోంది.

అయితే, ప్రతిపక్ష నాయకులు, ముఖ్యంగా మాజీ మంత్రి హరీశ్ రావు, 47 లక్షల మంది రైతులకు ఇంకా నిధులు అందలేదని, ప్రభుత్వం హామీలను పూర్తిగా నెరవేర్చలేదని విమర్శించారు. ఈ విమర్శలు ప్రభుత్వంపై ఒత్తిడిని పెంచుతున్నాయి, ముఖ్యంగా రైతుల ఆత్మహత్యలు, ఆర్థిక సంక్షోభం వంటి సమస్యలను ప్రతిపక్షం హైలైట్ చేస్తోంది.

### సామాజిక ప్రభావం

రైతు భరోసా పథకం రైతుల ఆర్థిక స్థిరత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. 18 నెలల్లో రైతుల కోసం రూ.1.01 లక్షల కోట్లు ఖర్చు చేసినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఈ నిధులు రైతులకు పెట్టుబడి సాయంగా మాత్రమే కాకుండా, వ్యవసాయ రంగంలో సాంకేతికత, డ్రిప్ ఇరిగేషన్, సోలార్ పంప్సెట్ల వంటి ఆధునిక పద్ధతులను ప్రోత్సహించడానికి కూడా ఉపయోగపడుతున్నాయి.

అయితే, అర్హత లేని రైతులకు గతంలో నిధులు దుర్వినియోగమైనట్లు ఆరోపణలు ఉన్నాయి, దీనిని సరిదిద్దేందుకు ప్రభుత్వం సమగ్ర నివేదికల సేకరణ, ధరణి రికార్డుల సవరణలపై దృష్టి పెట్టింది.

### దీర్ఘకాలిక ఆర్థిక వ్యూహం అవసరం

రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలు రైతులకు ఊరటనిచ్చినప్పటికీ, రుణాలపై ఆధారపడటం రాష్ట్ర ఆర్థిక ఆరోగ్యానికి సవాలుగా మారుతుంది. రాష్ట్ర ఆదాయాన్ని పెంచడానికి, రుణ భారాన్ని తగ్గించడానికి ప్రభుత్వం ఆదాయ వనరులను విస్తరించే వ్యూహాలపై దృష్టి సారించాలి. ఉదాహరణకు, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి, సేంద్రీయ వ్యవసాయ ప్రోత్సాహం, గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి వంటి చర్యలు ఆర్థిక స్థిరత్వాన్ని పెంపొందించగలవు. అదే సమయంలో, రైతు భరోసా నిధుల వినియోగంలో పారదర్శకత, అర్హత గల రైతులకు మాత్రమే సాయం అందేలా కఠిన చర్యలు అవసరం.

# హైదరాబాద్ వరద ముంపుపై హైడ్రా సరికొత్త వ్యూహం

భారీ వృక్షాలు విరిగి రోడ్లపై పడి ప్రమాదాలు సంభవించడం సర్వసాధారణంగా మారింది. ఈసారి హైదరాబాద్ నగరంలోని వరద కష్టాలకు ఛాన్సేలేదు. మేమున్నాం అంటోంది హైడ్రా. ఇప్పటి వరకూ ఓ లెక్క, ఈ వర్షాకాలం నుంచి మరో లెక్క అంటున్నారు హైడ్రా అధికారులు. వరద ముంపు నుంచి నగరవాసులను రక్షించేందుకు రాత్రీ ,పగలు తేడా లేకుండా, సహాయక చర్యలకు సిద్ధమనే సంకేతాలిస్తూ డీఆర్ఎఫ్ సిబ్బందిని మరింత బలోపేతం చేశారు. తాజాగా డీఆర్ఎఫ్ సిబ్బందికి అదనంగా మాన్ సూన్ టీమ్‌ను రంగంలోకి దించారు. జిహెచ్ఎంసీ పరిధిలో 50 డీఆర్ఎఫ్ టీమ్‌లు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. ఒక్కో టీమ్ లో 12మంది సిబ్బంది ఉంటారు. వీటితోపాటు ఈ ఏడాది 130 మాన్ సూన్ టీమ్స్ అందుబాటులోకి తెచ్చారు. ఒకప్పుడు 2సెంటిమీటర్ల వర్షపాతం నమోదైయ్యే నగరంలో ఇప్పుడు ఏకంగా 10సెంటిమీటర్లకు మించి వర్షపాతం నమోదు కావడంతో వరద ముంపు నుంచి నగరాన్నిసాధారణ పరిస్థితులు రోజురోజుకూ తీసుకురావడం కష్టంగా మారుతోంది. ఈ నేపథ్యంలో ఎక్కువ వరద ప్రభావం ఉండే 140 స్పాట్స్‌ను ముందుగా గుర్తించారు. సాధ్యమైనంత వేగంగా ఆ ముంపు ప్రాంతాలకు చేరుకోవడంతోపాటు, వరద ప్రభావం నుంచి సాధారణ పరిస్థితులకు తీసుకొస్తారు.వరద ముంపు సమయంలో సహాయక చర్యలతోపాటు బాధితులను రక్షించడంలో డీఆర్ ఎఫ్ పాత్ర కీలకమైనది. డీఆర్ ఎఫ్ వాహనాలలో సహాజయక చర్యలకు అవసరమైన పరికరాలు లేకుంటే, ఎంతమంది సిబ్బంది ఉన్నా ఇబ్బందులు తప్పవు. ఇకపై అటువంటి సమస్యలకు అవకాశం లేకుండా ప్రతీ డీఆర్ఎఫ్ వాహనంలోనూ ఎక్కడైనా బిల్డింగ్ కూలినప్పుడు విడిభాగాలను తొలగించేందుక ఉపయోగించే కట్టరు, కాలనీలలో ఇళ్లలోకి , రోడ్లపైకి భారీగా వర్షపు నీరు చేరితే వాటిని తొలిగించేందుకు సుగుణ మోటర్ తోపాటు, ముంపు ప్రభావం బాగా ఎక్కువ ఉంటే 10ఎమ్ హెచ్ పీ మోటర్ ఉపయోగించడం ద్వారా వరద నీటిని తోడటం ద్వారా లోతట్టు ప్రాంతాలను రక్షించనున్నారు. విధినిర్వహణలో అనుకోకుండ ప్రమాదాలు జరిగితే వెంటనే ప్రథమ చికిత్స చేసేందుకు ఫస్ట్ ఎయిడ్ కిట్, రాత్రి సమయంలో సైతం ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలకు ఆటంకం రాకుండా జనరేటర్, ఫోకస్ లైట్లు అందుబాటులో ఉంచారు. వరద నీటిలో ప్రయాణించేందుకు వాటర్ బోట్స్, జాకెట్స్ తోపాటు హమర్, ఫైర్ బాల్, ఫైర్ సిలిండర్, నెట్, రోప్ లాడర్ ఇలా వరద కష్టాల నుంచి నగరవాసులను రక్షించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకునేలా మాస్టర్‌ప్లాన్‌తో ముందుకెళ్లనున్నారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆధ్వర్యంలో పని చేస్తున్న ఈ డీఆర్ఎఫ్, మాన్ సూన్ టీమ్స్ ఈసారి హైదాబాద్ వాసులను వరద భయం రక్షించడం మాది బాధ్యత అంటున్నాయి.

## బనకచర్లపై భగ్గుమంటున్న తెలంగాణ

ప్రాథమిక అధ్యయనంలో, ఈ ప్రాజెక్ట్ 1980 నాటి గోదావరి జల వివాద ట్రిబ్యునల్ అవార్డు ,ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014ను ఉల్లంఘించినట్లు కనిపిస్తోంది. ఈ ప్రాజెక్ట్ తెలంగాణ నీటి హక్కుకు భంగం కలిగిస్తుంద”ని లేఖలో పేర్కొన్నారు.

**- తెలంగాణ అభ్యంతరం - కేంద్రానికి లేఖ**

గోదావరి బంకచర్ల లింక్ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వ అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ జనవరి 22, 2025న కేంద్ర ఆర్థిక , జలశక్తి మంత్రులకు తాను లేఖ రాశానని ఉత్తమ్ కుమార్ రెడ్డి తాను ఎంపీలకు పంపించిన లేఖలో వివరించారు.గోదావరి-బంకచర్ల అనుసంధాన పథకం డీపీఆర్ కేంద్రానికి అందలేదని, అయితే దానిని “ప్రస్తుత మార్గదర్శకాలు, ప్రస్తుత ట్రిబ్యునల్ అవార్డులు/అంతర్ రాష్ట్ర ఒప్పందాలు, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యావస్థీకరణ చట్టం అప్ర, 2014 కింద వివిధ నిబంధనల ప్రకారం” పరిశీలిస్తుందని హామీ ఇస్తూ, కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ తనకు 2025 మే 28న సమాధానం ఇచ్చారని చెప్పారు. “నేను, సీఎం రేవంత్ రెడ్డి జూన్ 3న కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌ను నేరుగా కలిసినప్పుడు కూడా ఈ విషయాన్ని ప్రస్తావించాం. ముఖ్యమంత్రి కేంద్రం మంత్రికి పంపిన లేఖలో ఈ అంశం కూడా ప్రధానంగా” ఉందని చెబుతూ ఉత్తమ్ కుమార్ రెడ్డి సీఎం రాసిన లేఖను ఎంపీలకు పంపారు. అలాగే జూన్ 13న మరో లేఖ రాసినట్లుగా కూడా చెప్పారు. “ప్రస్తుతం జల్ శక్తి మంత్రిత్వ శాఖ సీడబ్ల్యూసీ సమీక్షలో ఉన్న గోదావరి-బంకచర్ల పథకం యొక్క ప్రీ-ఫీజిబిలిటీ నివేదికను తిరస్కరించాలని నేను అభ్యర్థించాను.” అని ఉత్తమ్ ప్రస్తావించారు.

**- సీఎం చీఫ్ గెస్టు - కేంద్రమంత్రుల గౌరవ అతిథులు**

నేడు సాయంత్రం ఉత్తమ్ కుమార్ రెడ్డి కార్యాలయంలో జరిగే ఎంపీల సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షత వహించనున్నారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ గౌరవ అతిథులుగా హాజరవుతారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం సభ్యులందరికీ ఆహ్వానం పంపారు. ఏపీ ప్రతిపాదించిన ప్రాజెక్టుపై తాము ఇప్పటికే అభ్యంతరాలను తెలిపామని దీనిని ఎలా ముందుకు తీసుకెళ్లాలన్న దానిపైనే నేడు జరిగే సమావేశంలో చర్చిద్దాం అని ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రతిపాదించారు.

**- పార్లమెంట్ లో వ్యతిరేకించే వ్యూహం**

బనకచర్ల ప్రాజెక్టును తెలంగాణలో అన్ని రాజకీయ పక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. దీనిపై అఖిల పక్ష సమావేశం పెట్టమని హరీశ్‌రావ్ ఎప్పటి నుంచో అడుగుతున్నారు. అయితే ప్రభుత్వం దీనిపై అఖిలపక్ష సమావేశం పెట్టకుండా అన్ని పార్టీల ఎంపీల సమావేశం ఏర్పాటు చేసింది. బీఆర్ఎస్‌కు లోక్‌సభ ఎంపీలు లేరు కానీ ఆ పార్టీ రాజ్యసభ ఎంపీలకు ఆహ్వానం అందింది. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో అన్ని పార్టీల ఎంపీలకు ఆంధ్ర చేపట్టిన ఈ ప్రాజెక్టుకు అభ్యంతరం చెప్పాలన్నదే వ్యూహంగా కనిపిస్తోంది. పార్లమెంట్ వేదికగా తెలంగాణ వాయిస్ వినిపించాలన్నది ప్రధాన ఉద్దేశ్యంగా కనిపిస్తోంది.

**- తెలంగాణకు నష్టం లేదు - ఏపీ**

పోలవరం- బనకచర్ల ప్రాజెక్టుల వల్ల ఎగువ రాష్ట్రాలకులాంటి నష్టం లేదని సముద్రంలోకి వృథాగా వెళుతున్న 3000 టీఎంసీల నీటిని వాడుకోవడానికే ఈ ప్రాజెక్టులు చేపట్టామని ఆంధ్రప్రదేశ్ చెబుతోంది. “పోలవరం వద్ద లభ్యమయ్యే గోదావరి వరద జలాలను మాత్రమే ఉపయోగించుకుంటాం - వృథాగా సముద్రంలోకి పోయే నీటిని మాత్రమే బనకచర్లకు తరలిస్తాం - ఎక్కడా నికర జలాలను వాడట్లేదని స్పష్టంగా చెబుతున్నాం” అని ఏపీ నీటిపారుదల మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. తెలంగాణమ చాలా ప్రాజెక్టులకు ఎలాంటి అనుమతులు లేకుండానే టెండర్లు పిలిచిన పరిస్థితిని తాము చూశామని కాళేశ్వరం, సీతారామసాగర్, పాలమూరు-రంగారెడ్డి, సమ్మక్క బ్యారేజీ వంటి ప్రాజెక్టులకు ఎలాంటి అనుమతి లేకుండానే మీరు పనులు చేపట్టలేదా-? అని ఆయన ప్రశ్నించారు. కాళేశ్వరం లాంటి భారీ ప్రాజెక్టు తమ ఎగువున కట్టినా తాము సహకరించామన్నారు. “తెలంగాణ ప్రాజెక్టులు ఆపాలన్న దురుద్దేశం మాకు ఎప్పుడూ లేదు - తెలంగాణలో ఎన్నోప్రాజెక్టులకు సీఎం చంద్రబాబు సహకరించారు ” అని రామానాయుడు చెప్పారు.

## అక్టోబరు 2 నాటికి ఏపీలో ప్లాస్టిక్ రహిత నగరాలు

ముఖ్యమంత్రి ఈ ఆదేశాలు జారీ చేశారు. ప్లాస్టిక్ వ్యర్థాల సమస్యను అధిగమించేందుకు 87 పట్టణ ప్రాంతాల్లో 157 రెడ్యూస్-రీయూజ్-రీసైకిల్ (ఆర్ఆర్ఆర్) కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్దేశించారు. రాష్ట్రంలో పేరుకుపోయిన చెత్తను తక్షణమే తొలగించాలని, రీసైక్లింగ్ మరియు చెత్తను వేరు చేయడంపై 90 రోజుల్లోగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సమర్పించాలని ఆదేశించారు.వ్యర్థాల నిర్వహణలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన వారికి ప్రోత్సాహకంగా వచ్చే ఏడాది అక్టోబర్ 2 నుంచి ‘స్వచ్ఛత’ అవార్డులను అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

స్థానిక సంస్థలు, స్వయం సహాయక సంఘాలు, అంగన్‌వాడీలు, పాఠశాలలు-కళాశాలలు, బస్టాండ్లు, ఆసుపత్రులు, ఎన్జీవోలు, వివిధ సంస్థల వారీగా ఈ అవార్డులను అందజేయాలని నిర్దేశించారు.రాష్ట్రంలో వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేసేందుకు, వ్యర్థాల నుంచి సంపద సృష్టించే లక్ష్యంతో రెండు నెలల్లోగా సర్క్యులర్ ఎకానమీకి సంబంధించిన తుది పాలసీని తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. ఇందులో భాగంగా, ఏడాదిలోగా రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో సర్క్యులర్ ఎకానమీ పార్కులను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. మొదటి దశలో విశాఖపట్నంలో 400 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న పార్కును అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించాలని, ఇందుకుగాను వివిధ దేశాల్లోని విజయవంతమైన పార్కులను అధ్యయనం చేయాలని సూచించారు. ఈ పార్కుల ద్వారా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు ఆకర్షించేలా చూడాలన్నారు. వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లలో ఆధునిక యంత్రాల వినియోగాన్ని పెంచాలని కూడా ఆయన దిశానిర్దేశం చేశారు. ‘మెటీరియల్ రీసైక్లింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా’ సమర్పించిన ‘సర్క్యులర్ ఎకానమీ పార్కుల’ ఏర్పాటు ప్రతిపాదనలను కూడా సీఎం పరిశీలించారు.సర్క్యులర్ ఎకానమీ కింద కేంద్ర ప్రభుత్వం గుర్తించిన మున్సిపల్, వాహనాలు, లిథియం బ్యాటరీలు, జిప్సం, టైర్లు, రబ్బర్, ఎలక్ట్రానిక్, వ్యవసాయం, పారిశ్రామిక, ఆక్వా వ్యర్థాలు వంటి 11 రంగాలపై ప్రధానంగా దృష్టి సారించాలని ముఖ్యమంత్రి సూచించారు. వీటికి అదనంగా గనులు, చేనేత, పశుసంవర్ధక శాఖలను కూడా కలుపుకుని సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. నగర పాలక సంస్థలు, పంచాయతీల్లో జీరో వేస్ట్ లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలన్నారు.

# ఇరాన్‌పై బాంబుల దాడి..

**సురక్షిత ప్రాంతాలకు భారతీయ విద్యార్థుల తరలింపు**



ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య భీకర యుద్ధం జరుగుతుండటంతో ఇరాన్ లో ఉన్న భారతీయ విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో వీడియోలను షేర్ చేస్తున్నారు. దీంతో స్పందించిన భారత విదేశాంగ శాఖ.. ఇరాన్ నగరాల్లో చిక్కుకున్న తమ విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు చేపట్టింది. ప్రస్తుతం దాదాపు 10,000 మంది భారతీయులు ఇరాన్‌లో ఉన్నారు. ఇరాన్ లో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్న క్రమంలో తమ పౌరులను సురక్షితంగా తరలించాలని భారత్ చేసిన విజ్ఞప్తికి టెహ్రాన్ సోమవారం స్పందించింది. భారత దౌత్యవేత్తలు, పౌరులను సురక్షితంగా తరలించడంలో పూర్తి సహకారాన్ని అందిస్తామని టెహ్రాన్ తెలిపింది. ఇజ్రాయెల్ తో కొనసాగుతున్న ఘర్షణ కారణంగా ఇరాన్ వైమానిక ప్రాంతం మూసివేయబడినప్పటికీ భారత్ అభ్యర్థనను దృష్టిలో ఉంచుకుని.. విదేశీ విద్యార్థులు, పౌరులను తరలించేందుకు అజర్‌బైజాన్, తుర్క్‌మెనిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్‌లతో ఉన్న అన్ని భూ సరిహద్దులు ప్రస్తుతం తెరిచి ఉంచామని, భారతీయ పౌరులను సురక్షితంగా తరలించవచ్చని టెహ్రాన్ తెలిపింది. ఇరాన్‌లోని కొంతమంది భారతీయ విద్యార్థులను దేశంలోని సురక్షిత ప్రదేశాలకు తరలిస్తున్నట్లు భారత విదేశాంగ శాఖ తెలిపింది. “టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం విద్యార్థుల భద్రతా పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తోంది. రాయబార కార్యాలయం సహకారంతో విద్యార్థులను ఇరాన్‌లోని సురక్షిత ప్రదేశాలకు తరలిస్తున్నారు. ఇతర సాధ్యమయ్యే అవకాశాలను కూడా పరిశీలిస్తున్నారు” అని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

# ఇజ్రాయిల్ దాడిలో ఖమేనీ సన్నిహితుడు హతం

ఆపరేషన్ ‘రైజింగ్ లయన్’ పేరుతో ఇజ్రాయిల్, ప్రామిస్ ట్రూతో ఇరాన్‌ల మధ్య యుద్ధం ఐదో రోజూ కొనసాగుతోంది. ఈక్రమంలో ఇజ్రాయిల్ దాడిలో ఇరాన్ మరో కీలన నేతలను కోల్పోయింది.టెహ్రాన్‌పై టెల్‌అవీవ్ చేసిన దాడుల్లో ఇరాన్ సీనియర్-మోస్ట్ మిలిటరీ అధికారి, ఇరాన్ సుప్రీంలీడర్ అయతొల్లా అలీ ఖమేనీ సన్నిహిత సైనిక సలహాదారు అయిన అలీ షాద్మానీ మృతి చెందినట్లు ఇజ్రాయెల్ దళాలు వెల్లడించాయి. ఆయన సెంట్రల్ టెహ్రాన్‌లోని ఓ ప్రదేశంలో తల దాచుకున్నట్లు తమకు వచ్చిన కచ్చితమైన సమాచారంతో ఈ దాడులు జరిపినట్లు పేర్కొంది. ఇజ్రాయెల్‌పై ఇరాన్ చేస్తున్న పలు క్షిపణి దాడులకు అలీ షాద్మానీ నేతృత్వం వహించారని తెలిపింది. మరోవైపు ఇరాన్..ఇజ్రాయెల్‌పై ప్రతిదాడులు చేస్తోంది. మంగళవారం దాదాపు 20 బాలిస్టిక్ క్షిపణులను టెల్‌అవీవ్‌పై ప్రయోగించడంతో భారీ నష్టం సంభవించినట్లు ఐడీఎఫ్ పేర్కొంది. భవనాలు, వాహనాలపై క్షిపణులు పడడంతో మంటలు ఎగసిపడుతున్నట్లు తెలిపింది.

# ఇరానీయన్‌లకు ట్రంప్ వార్నింగ్..



ఇరానీయన్లందరూ టెహ్రాన్‌ను ఖాళీ చేయాల్సిందిగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బెదిరింపులకు దిగారు. అణ్వాయుధ ఒప్పందాన్ని ఇరాన్ తిరస్కరించిందని పేర్కొన్నారు. ”నేను సూచించిన ఒప్పందంపై ఇరాన్ సంతకం చేసి ఉండాలి. ఎంత అవమానకరం. మానవ జీవితాలను పణంగా పెట్టడం. ఇరాన్ అణ్వాయుధాలను కలిగి ఉండకూడదు. అందరూ వెంటనే ఇరాన్‌ను ఖాళీ చేయాలి” అని ట్రంప్ తన సోషల్‌మీడియా ట్రూత్‌లో పేర్కొన్నారు. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్త పరిస్థితుల కారణంగా కెనడాలో జరుగుతున్న జి7 సదస్సు నుండి ట్రంప్ ఒకరోజు ముందే వీడనున్నట్లు వైట్‌హౌస్ పేర్కొంది. జాతీయ భద్రతా మండలి సమావేశం జరగనున్నట్లు తెలిపింది. ఇజ్రాయిల్ మరియు ఇరాన్‌లను కాల్పుల విరమణకు అంగీకరించేలా చేయడమే ప్రధాన లక్ష్యమైనందున ట్రంప్ ముందస్తు నిష్క్రమణ సరైనదేనని ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ పేర్కొన్నారు. ఇజ్రాయిల్, ఇరాన్‌ల మధ్య ఐదవరోజైన మంగళవారం కూడా దాడులు కొనసాగుతున్నాయి. మంగళవారం తెల్లవారుజామున ఇరాన్‌లో భారీ వైమానిక, రక్షణ కాల్పులు జరిగాయని ఇరాన్ మీడియా ప్రకటించింది.320 కి.మీ దూరంలో ఉన్న కీలకమైన అణుస్థావరాలకు కేంద్రమైన నాటాంజ్‌లో కూడా వైమానిక దాడులు జరిగినట్లు తెలిపింది. ఐదురోజుల దాడుల్లో 224 మంది మరణించారని, వారిలో ఎక్కువ మంది పౌరులు ఉన్నారని ఇరాన్ ప్రకటించగా, 24 మంది పౌరులు మరణించారని ఇజ్రాయిల్ పేర్కొంది. ఇరాన్ దాడుల కారణంగా సుమారు 3,000మంది ఇజ్రాయిలీలను ఖాళీ చేయించినట్లు ఇజ్రాయిల్ ఆర్థిక మంత్రి బెజలెల్ స్మోట్రిచ్ పేర్కొన్నారు.

## ఆస్ట్రియాలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ



ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆస్ట్రియాలో పర్యటిస్తున్నారు. 2022లో రష్యా ఉక్రెయిన్‌పై పూర్తి స్థాయి సైనిక చర్యలు చేపట్టిన అనంతరం ఇది యూరోపియన్ యూనియన్ సభ్య దేశంలో జెలెన్‌స్కీ మొదటి పర్యటన. జెలెన్‌స్కీ సోమవారం ఆస్ట్రియా అధ్యక్షుడు అలెగ్జాండర్ వాన్‌డెర్ బెల్లెన్ మరియు చాన్సలర్ క్రిస్టియన్ స్టాకర్‌లతో సమావేశం కానున్నారు. అనం తరం ఇద్దరు అధ్యక్షులు మీడియా సమావేశం నిర్వహించనున్నారు. జెలెన్‌స్కీ భార్య, ప్రథమ మహిళ ఒలెనా జెలెన్స్కా మరియు వాన్ డెర బెల్లెన్ భార్య డోరిస్ ష్మిడౌర్ కూడా సమావేశం కానున్నారు. శాంతి భద్రతలను ప్రోత్సహించడంలో మహిళల పాత్ర గురించి చర్చించనున్నారు. రెండవ ఉక్రెయిన్‌పై రష్యా దాడిని ఆస్ట్రియా ఖండించింది. అయితే రష్యాతో దౌత్య సంబంధాలను కొనసాగించాల్సిన అవసరాన్ని కూడా నొక్కి చెప్పింది.

# ఎయిర్‌పోర్టుల మూసివేత..

**చిక్కుకుపోయిన వేలాదిమంది**

ఇజ్రాయెల్ - ఇరాన్ యుద్ధం తీవ్రమవుతున్న నేపథ్యంలో పశ్చిమాసియా దేశాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. పశ్చిమాసియాలోని పలు దేశాల్లో గగనతలాలపై ఆంక్షలు విధించారు. ఇజ్రాయెల్ భారీ క్షిపణి దాడులకు పాల్పడుతుండడంతో ఇరాన్ తమ గగనతలాన్ని పూర్తిగా మూసివేసింది. లెబనాన్, జోర్డాన్, ఇరాక్‌లోనూ విమానాల రాకపోకలు నిలిచిపోయాయి. పశ్చిమాసియా వ్యాప్తంగా ఎయిర్‌పోర్టులు మూతపడటంతో వేలాది మంది ప్రయాణికులు అక్కడే చిక్కుకోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దాదాపు 10వేలకు పైగా ప్రయాణికులు ఇరాన్ సహా పశ్చిమాసియాలోని పలు ప్రాంతాల్లో చిక్కుకుపోయినట్లు ఓ రిటైర్డ్ పైలట్, విమానయాన భద్రతా నిపుణుడు జాన్ కాక్స్ పేర్కొన్నారు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదం..

**- 144మంది డీఎన్ఎ గుర్తింపు**



అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిరిండియా ప్రమాదం జరిగిన ఐదు రోజుల తర్వాత 144మంది బాధితులను డిఎన్ఎ నమూనాల ద్వారా గుర్తించామని అధికారులు మంగళవారం వెల్లడించారు. 101 మృతదేహాలను కుటుంబసభ్యులకు అప్పగించామని అన్నారు. ”మంగళవారం ఉదయం వరకు, 144 డిఎన్ఎ నమూనాలను పరీక్షించారు. 101 మృతదేహాలు ఇప్పటికే కుటుంబసభ్యులకు అప్పగించారు. ఈ 101 మృతదేహాల్లో ఐదు విమాన ప్రయాణికులు, సిబ్బంది కాదు ” అని అహ్మదాబాద్ సివిల్ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ రాకేస్ జోషి మీడియాకు తెలిపారు. 101 మృతదేహాలు గుజరాత్, మహారాష్ట్ర, బీహార్, రాజస్థాన్ మరియు డయ్యూల్లోని కుటుంబాలకు అప్పగించామని అన్నారు. బాధితులందరి డిఎన్ఎ ప్రొఫైలింగ్ మంగళవారం సాయంత్రం లేదా బుధవారం ఉదయం నాటికి పూర్తవుతుందని భావిస్తున్నామని వైద్యులు పేర్కొన్నారు. ఐదు రోజుల క్రితం గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రభుత్వం మెడికల్ కాలేజీ భవనంపై కుప్పకూలిన సంగతి తెలిసిందే. ప్రమాదంలో మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోవడంతో బాధితులను గుర్తించేందుకు అధికారులు డిఎన్ఎ పరీక్షలు నిర్వహిస్తున్నారు.

## భారీ వర్షాలు..18 మంది మృతి

మహారాష్ట్రలో జూన్ 1 నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా 18 మంది మరణించగా.. 65 మంది గాయపడినట్లు అధికారులు వెల్లడించారు. స్టేట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ నివేదిక ఆధారంగా.. వర్షాల వల్ల సంభవించిన రోడ్డు ప్రమాదాలు, వంతెనల నుంచి పడిపోవడం, మునిగిపోవడం, పిడుగుపాటు, అగ్నిప్రమాదాల వంటి ఘటనలలో ఈ మరణాలు నమోదయ్యాయి. ముంబై సిటీ, ముంబై సబర్బన్, రత్నగిరి, సింధుదుర్గ్, రాయ్‌గఢ్ జిల్లాల్లో గత 24 గంటల్లో భారీ వర్షాలు కురిశాయి, దీంతో అనేక ప్రాంతాల్లో నీటి నిలిచిపోవడంతో తీవ్ర సమస్యలు తలెత్తాయి. భారత వాతావరణ శాఖ కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్రలో జూన్ 16న రెడ్ అలర్ట్ జారీ చేయగా.. 12 గంటల పాటు ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురిశాయి. ముఖ్యంగా రాయ్‌గఢ్ జిల్లాలో ఒక రోజులో 280 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఇతర ప్రాంతాలైన ముంబైలోని కొలాబా (160 మి.మీ.) లోనావల (70 మి.మీ. )లో కూడా గణనీయమైన వర్షపాతం రికార్డయింది. జూన్ 15న పుణె జిల్లాలోని కుందమాల గ్రామం సమీపంలో బ్రిటిష్ కాలంలో నిర్మించిన వంతెన కూలిపోవడంతో నలుగురు మరణించారు. అలాగే 40 మందికి పైగా గాయపడ్డారు. రాయ్‌గఢ్, పుణె, ముంబైలో నీటి నిల్వ కారణంగా రవాణా సేవలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలు రెస్క్యూ ఆపరేషన్ల కోసం మోహరించబడ్డాయి. ప్రస్తుతం కూడా వర్షాలు కురుస్తుండటంతో మహారాష్ట్రలోని అనేక ప్రాంతాల్లో జనజీవనం అస్తవ్యస్తంగా మారిపోయింది. దీంతో ప్రభుత్వం కూడా ఏమి చేయలేని పరిస్థితులు నెలకొన్నాయి.

## జనగణనకు గెజిట్ నోటిఫికేషన్

న్యూఢిల్లీ: దేశంలో 16ఏండ్ల తరువాత చేపట్టనున్న జనగణనకు సోమవారం కేంద్ర హోం శాఖ గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ జనగణన మొత్తంగా 16వది కాగా స్వాతంత్ర్యానంతరం చేపట్టబోయే 8వ జనగణన కానుంది. రెండు దశల్లో చేపట్టే ఈ ప్రక్రియ 2027 మార్చి 1 నాటితో పూర్తి కానుంది. తొలి దశలో భాగంగా హిమాలయ ప్రాంతాలైన జమ్మూకాశ్మీర్, లద్దాఖ్, ఉత్తరా ఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లో 2026 అక్టోబర్ 1 నాటికి, రెండో దశలో భాగంగా దేశంలోని మిగిలిన రాష్ట్రాల్లో 2027 మార్చి 1నాటికి జనగణన పూర్తి కానుంది. అయితే ఈసారి జనగణనతోపాటు కుల గణననూ చేపడుతున్నారు. ఇందుకోసం మొత్తం 34 లక్షల మంది గణకులు, సూపర్‌వైజర్లు, 1.34 లక్షల మంది సిబ్బంది పని చేస్తారు. ఈసారి జనాభా లెక్కల సేకరణ అంతా ట్యాబ్‌ల ద్వారా పూర్తిగా డిజిటల్ రూపంలోనే సాగుతుందని కేంద్ర హౌంశాఖ వెల్లడించింది. ప్రభుత్వం వెల్లడించే పోర్టళ్లు, యాప్‌లలో ప్రజలు సొంతంగానే తమ వివరాలను నమోదు చేసే వెసులుబాటునూ కల్పిస్తున్నారు. డేటా భద్రత కోసం కఠినమైన చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపింది. సమాచారణ సేకరణ, బదిలీ, స్టోరేజీని అత్యంత కట్టుదిట్టంగా చేపడుతున్నట్టు పేర్కొంది. 1948 నాటి జనగణన చట్టంలోని సెక్షన్ 3 ప్రకారం జన-కులగణనను చేపట్టనున్నట్టు వివరించింది. ఇక 2021లో జనగణన కోసం ప్రభుత్వం రూ.12,695.58 కోట్లను కేటాయించగా.. ఈసారి జనగణనకు రూ. 13 వేల కోట్ల వరకూ వ్యయం అయ్యే అవకాశం ఉండగా.. ప్రస్తుతానికి కేంద్రం 2025-26 బడ్జెట్‌లో కేవలం రూ. 574.80 కోట్ల నిధులను మాత్రమే కేటాయించింది.ద

## మహిళా ప్రయాణికురాలిపై ర్యాపిడో డ్రైవర్ దౌర్జన్యం

ప్రయాణికురాలిపై ఓ రాపిడో బైక్ ట్యాక్సీ డ్రైవర్ చేయిచేసుకున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మూడు రోజుల క్రితం బెంగళూరు లోని జయనగర్ ప్రాంతం లోని ఓ ఫుట్‌వేర్ షోరూం ముందు జరిగిన ఈ సంఘటన తాజాగా వెలుగు లోకి చ్చింది. దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బెంగళూరు నగరం లోని ఓ నగల దుకాణంలో పనిచేస్తున్న ఓ యువతి షాప్‌కు వెళ్లడానికి ర్యాపిడో బైక్ టాక్సీని బుక్ చేసుకుంది. రైడర్ ఆమెను షార్ట్‌కట్‌లో తన షోరూం దగ్గరకు తీసుకెళ్లాడు. అయితే రైడర్ బైక్‌ను నిర్లక్ష్యంగా, వేగంగా నడుపుతున్నాడని ఆమె భయాందోళనలకు గురై మధ్యలోనే ఆపేసి బైక్ దిగిపోయింది. రైడర్ డ్రైవింగ్ తీరుపై నిలదీసింది. దీంతో ఇరువురి మధ్య వాగ్వాదం పెరిగింది. యువతికి కన్నడ, ర్యాపిడో డ్రైవర్‌కు ఇంగ్లీష్ రాకపోవడంతో ఇరువురి మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఛార్జీ డబ్బులతో పాటు హెల్మెట్ తిరిగి ఇవ్వాలని ర్యాపిడో డ్రైవర్ గట్టిగా అడిగాడు. దానికి యువతి నిరాకరించింది. దీంతో రైడర్ ఆమెను గట్టిగా కొట్టగా ఆమె కింద పడిపోయింది. పోలీసులు ఈ సంఘటనపై దర్యాప్తు చేపట్టారు.

# ఈ పండు తింటే మంచిదట..!



మనం తినే పండ్లలో ఆరోగ్యానికి చాలా మేలు చేసే పండ్లలో అంజీర్ పండు చాలా ప్రత్యేకమైనది. చూడటానికి మామూలుగా కనిపించినా.. ఇందులో ఉన్న ఔషధ గుణాలు మనం ఊహించలేనంత గొప్పవి. ముఖ్యంగా పురుషుల ఆరోగ్యాన్ని బలోపేతం చేయడంలో ఈ పండు చాలా సహాయపడుతుంది. అంజీర్ పండులో సహజంగా శక్తినిచ్చే విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీర శక్తిని పెంచడమే కాకుండా శరీరంలోని అన్ని వ్యవస్థలను సమతుల్యంగా ఉంచుతాయి.

ముఖ్యంగా ఇందులో ఉండే జింక్ అనే ఖనిజం పురుషుల్లో టెస్టోస్టిరాన్ హార్మోన్ ను ఉత్తేజపరుస్తుంది. ఇది పురుషుల సంతానోత్పత్తి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. అంజీర్ పండులో ఉండే యాంటీఆక్సిడెంట్లు రక్తనాళాల్లో కొవ్వు గడ్డలు ఏర్పడకుండా ఆపుతాయి. దీని వల్ల గుండె సంబంధిత సమస్యలు దూరంగా ఉంటాయి. ఇందులో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ పండులో విటమిన్ బీ6 ఎక్కువగా ఉంటుంది. ఇది మెదడులో హార్మోన్ల సమతుల్యతను మెరుగుపరిచి మెదడు పనితీరును పెంచుతుంది. దాని వల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుంది మంచి ఏకాగ్రత వస్తుంది. అంజీర్ పండులో నెమ్మదిగా జీర్ణమయ్యే ఫైబర్ ఉంటుంది. ఇది కడుపు శుభ్రం చేయడానికి, మలబద్ధకం రాకుండా నివారించడానికి సహాయపడుతుంది. గ్యాస్, అసిడిటీ లాంటి సమస్యలు తగ్గడానికి ఇది సహజ చికిత్సలా పని చేస్తుంది. నిద్రలేమి సమస్యతో బాధపడే వారికి అంజీర్ పండు ఒక మంచి సహాయకారి. ఇందులో ఉండే మెగ్నీషియం, ట్రిప్టోఫాన్ శరీరాన్ని విశ్రాంతి స్థితికి తీసుకెళ్లి నిద్రను మెరుగుపరుస్తాయి.అంజీర్ పండులో ఐరన్ ఎక్కువగా ఉండటం వల్ల హీమోగ్లోబిన్ స్థాయిలు పెరుగుతాయి. ఇది రక్తహీనతను నివారించి శరీరాన్ని శక్తివంతంగా మార్చడంలో సహాయపడుతుంది. అలసట, నీరసం లాంటి లక్షణాలు తగ్గుతాయి. రాత్రిపూట రెండు లేదా మూడు ఎండిన అంజీర్ పండ్లను ఒక గ్లాసు పాలలో నానబెట్టి ఉదయం ఖాళీ పొట్టతో తీసుకోవాలి. ఇలా తీసుకోవడం ద్వారా శరీరానికి పూర్తిగా శక్తి లభిస్తుంది. చలికాలంలో వేడి పాలలో వేసుకుని తినడం మంచిది. బాదం, వాల్ నట్ లతో కలిపి తింటే మరింత మంచి ఫలితం ఉంటుంది.

# రాత్రిపూట ఎక్కువసార్లు యూరిన్‌కి వెళ్తున్నారా..?



మన శరీర ఆరోగ్యాన్ని సూచించే ముఖ్యమైన అంశాలలో మూత్ర విసర్జన ఒకటి. మనం రోజులో ఎన్నిసార్లు మూత్రానికి వెళ్తున్నామనే దానిపై మన ఆరోగ్యం ఆధారపడి ఉండొచ్చు. అయితే అందరికీ ఒకే విధంగా ఉండదు. వయసు, జీవనశైలి, తాగునీటి పరిమాణం లాంటి అంశాలపై ఇది ఆధారపడుతుంది. మన శరీరంలోకి వెళ్లిన నీరు, ఆహారం లాంటివి జీర్ణం అయిన తర్వాత మిగిలిన వ్యర్థ పదార్థాలు మూత్ర రూపంలో బయటకు వస్తాయి. మూత్రపిండాలు రక్తాన్ని శుద్ధి చేస్తాయి. తర్వాత తయారైన మూత్రం మూత్రాశయంలో నిల్వ ఉంటుంది. అది నిండినప్పుడు మెదడుకు సంకేతం వెళ్తుంది. అప్పుడు మనం మూత్ర విసర్జన చేస్తాం. ఇది ఒక సహజ ప్రక్రియ. సాధారణంగా ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి రోజులో సగటున 6 నుంచి 7 సార్లు మూత్ర విసర్జన చేస్తాడు. అయితే రోజుకు 4 నుంచి 10 సార్లు మధ్యలో ఉన్నా అది కూడా సాధారణమే. కానీ రాత్రి సమయంలో ఒకసారికి మించి తరచుగా మూత్రానికి వెళ్లడం సాధారణం కాదు. ఇది శరీరంలో ఏదో మార్పు జరుగుతోందనే సంకేతం కావొచ్చు. ఈ కారణాల వల్ల కొంతమందికి తరచుగా మూత్రానికి వెళ్లాల్సి రావచ్చు. కానీ కొన్ని సార్లు ఇది దాగి ఉన్న ఆరోగ్య సమస్యల లక్షణం కూడా కావొచ్చు. మీరు రోజులో పదిసార్ల కంటే ఎక్కువ సార్లు లేదా నాలుగు సార్ల కన్నా తక్కువగా మూత్ర విసర్జన చేస్తే అది ఒక హెచ్చరిక కావొచ్చు. అలాగే కింద ఇచ్చిన లక్షణాలు ఉన్నా వెంటనే డాక్టర్ ను కలవాలి. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్ ను కలిసి అసలు కారణాన్ని తెలుసుకొని చికిత్స తీసుకోవాలి. మీ శరీరానికి సంబంధించిన చిన్న చిన్న విషయాలను గమనించడం ద్వారా పెద్ద సమస్యలను ముందుగానే నివారించవచ్చు. మూత్ర విసర్జన అలవాట్లు కూడా అలాంటి వాటిలో ఒకటి. అలవాట్లు సాధారణంగా ఉన్నా బాగానే ఉంటుంది. కానీ మార్పులు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకండి. ఆరోగ్యంగా ఉండటానికి ఎప్పటికప్పుడు శరీర సంకేతాలను గమనిస్తూ ముందు జాగ్రత్తలు తీసుకోవాలి.

# రోజూ బెల్లం ముక్క తింటున్నారా?



నేచురల్ స్వీట్నర్‌గా ఉపయోగపడే బెల్లంలో అనేక పోషకాలు ఉంటాయి. అందుకే ప్రతిరోజూ ఒక చిన్న బెల్లం ముక్క తింటే అనేక ప్రయోజనాలు పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చక్కెరకు బదులుగా బెల్లాన్ని వాడటం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చు అంటున్నారు నిపుణులు. ఇది తీపి తినాలని కోరుకునే ఆశను తీర్చడమే కాకుండా, శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తుంది. బెల్లంలో ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, ఫాస్ఫరస్ వంటి ఖనిజాలున్నాయి. ఇవి శరీరానికి అవసరమైన పోషకాలు. బెల్లం తినడం వల్ల రక్తహీనత తగ్గించుకోవచ్చు. ఇందులో ఉండే ఐరన్ శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచి రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది. రోజూ బెలం తినడం వల్ల నెలసరి సమయంలో వచ్చే కడుపునొప్పి నుండి కూడా ఉపశమనం పొందవచ్చు. వంటకాల్లో బెల్లం వినియోగించి ఈ సమస్యను తగ్గించుకోవచ్చు. బెల్లంలో ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, ఫాస్ఫరస్ వంటి ఖనిజాలున్నాయి. ఇవి శరీరానికి అవసరమైన పోషకాలు. బెల్లం తినడం వల్ల రక్తహీనత తగ్గించుకోవచ్చు. ఇందులో ఉండే ఐరన్ శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచి రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది. రోజూ బెలం తినడం వల్ల నెలసరి సమయంలో వచ్చే కడుపునొప్పి నుండి కూడా ఉపశమనం పొందవచ్చు. వంటకాల్లో బెల్లం వినియోగించి ఈ సమస్యను తగ్గించుకోవచ్చు. బెల్లంలో ఉండే కార్బోహైడ్రేట్స్ మన శరీరానికి కావాల్సిన శక్తిని అందిస్తాయి. రోజూ ఓ బెల్లం ముక్క తినడం వల్ల అలసటను కూడా తగ్గించుకోవచ్చు. భోజనం చేశాక ఓ బెల్లం ముక్క తింటే త్వరగా జీర్ణమవుతుంది. దాంతోపాటు స్వీట్స్ తినాలనే కోరికను కూడా తగ్గించుకోవచ్చు. బెల్లంలో యాంటీఆక్సిడెంట్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో హానికరమైన టాక్సిన్లను వెలికితీస్తాయి. సీజనల్ ఇన్ఫెక్షన్లు, జలుబు, దగ్గు లాంటి సమస్యల నుంచి రక్షణ కల్పిస్తాయి. బెల్లంలో ఉండే పొటాషియం, ఫాస్ఫరస్ ఎముకల బలాన్ని పెంచుతాయి. దీనివల్ల శరీరంలో క్యాలరీలు త్వరగా ఖర్చవుతాయి. దీంతో మీరు దృఢంగా ఉంటారు. బెల్లం తినడం ద్వారా గొంతు సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. గొంతు ఇన్ఫెక్షన్లు రాకుండా ఉండాలంటే బెల్లం తినాలి. బెల్లం తినడం వల్ల శ్వాస సంబంధిత సమస్యలు కూడా త్వరగా తగ్గుతాయి. ఆస్తమా, ఎలెర్జీలకు బెల్లం మంచి ఔషధంలా పనిచేస్తుంది. మీరు తరచూ మలబద్ధకంతో బాదపడుతున్నట్లయితే బెల్లం మీకు మంచి పరిష్కారం చూపిస్తుంది. రోజూ బెల్లం తినడం బెల్లం వల్ల ఈ సమస్య తగ్గి మీరు యాక్టివ్‌గా మారుతారు. బెల్లం శరీరంలోని హానికర ద్రవ్యాలను బయటకు పంపించడంలో సహాయపడుతుంది. కాలేయాన్ని శుభ్రంగా ఉంచి, ఆరోగ్యంగా పనిచేసేలా చేస్తుంది. భోజనం చేసిన తర్వాత కొద్దిగా బెల్లం తీసుకుంటే జీర్ణక్రియ మెరుగవుతుంది. అజీర్తి, మలబద్ధకం లాంటి సమస్యలు తలెత్తవు. పేగుల పని తీరును సజావుగా చేస్తుంది. బెల్లం శరీరాన్ని లోపలినుండి వెచ్చగా ఉంచుతుంది. ముఖ్యంగా చలికాలంలో బెల్లం తినడం వల్ల శరీరం గాఢంగా వేడి చెందుతుంది. అందుకే చలికాలంలో బెల్లంతో తయారైన పాకాలు, లాడూలు వంటివి తినడం ఆనవాయితీగా మారింది.

# ఈ ఆహార పదార్థాలతో క్యాన్సర్ ముప్పు!



ప్రస్తుతం క్యాన్సర్ అనేది చాపకింద నీరులా విస్తరిస్తుంది. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ఎవరినీ వదిలిపెట్టడం లేదు. ప్రాథమిక స్థాయిలో కూడా దీని లక్షనాలు గుర్తించడం చాలా కష్టమైపోతుంది. దీని వలన చాలా మంది తమ ప్రాణాలు కోల్పోతున్నారు. అందుకే క్యాన్సర్ పట్ల ప్రత్యేక అవగాహన కలిగి ఉండటమే కాకుండా మంచి ఆహారం తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచిస్తున్నారు ఆరోగ్య నిపుణులు. ప్రస్తుం క్యాన్సర్ కేసులు అనేవి విపరీతంగా పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా క్యాన్సర్ ప్రమాదంలో కీలక పాత్ర ఆహారందే ఉండటం వలన కొన్ని రకాల ఆహారపదార్థాలకు చాలా దూరంగా ఉండాలని సూచిస్తున్నారు ఆరోగ్య నిపుణులు. హార్వర్డ్ పరిశోధన బృధం చేసిన ఓ పరిశోధనలో కొన్ని రకాల ఆహార పదార్థాలను అతిగా తీసుకోవడం వలన క్యాన్సర్ ప్రమాదం పెరుగుతుందని చెప్తున్నారు. ప్రాసెస్ చేసిన ఫుడ్ క్యాన్సర్ ముప్పుకు పెద్ద కారణం అవుతుందంట. అందుకే వీలైనంత వరకు ఇలాంటి ఆహారపదార్థాలకు చాలా దూరంగా ఉండాలని సూచిస్తున్నారు వైద్య నిపుణులు. ప్రాసెస్ చేయబడిన మాంసాలను తినడం వలన ఇందులోని పాలీ సైక్లిక్ ఆరోమాటిక్ హైడ్రోకార్బన్లు వంటి సమ్మేళానాలు పెద్ద పేగు లేదా కడుపు క్యాన్సర్‌కు కారణం అవుతున్నాయంట. వీటి వలనే చాలా మంది క్యాన్సర్ బారినపడుతున్నారంటున్నారు ఆరోగ్య నిపుణులు. అధికంగా చక్కెర తీసుకోవడం, చక్కెర ఎక్కువగా ఉండే పానీయాలు, ఫుడ్ తీసుకోవడం కూడా క్యాన్సర్‌కు కారణం అవుతుందంట. చక్కెర నేరుగా క్యాన్సర్‌కు కారణం కానప్పటికీ, అధిక మొత్తంలో చక్కెరను దీర్ఘకాలికంగా తీసుకోవడం వల్ల మాత్రం క్యాన్స్ వచ్చే ప్రమాదం లేకపోలేదు అంటున్నారు నిపుణులు. చక్కెర ఎక్కువ తీసుకోవడం వలన ఊబకాయం, ఇన్సులిన్ నిరోధకత, దీర్ఘకాలిక వాపు వస్తుంది, ఇవన్నీ రొమ్ము , పెద్దప్రేగు క్యాన్సర్‌లతో సహా అనేక క్యాన్సర్‌ల ప్రమాదాన్ని పెంచుతాయంట. అందుకే చక్కెరకు ఎంత దూరం ఉంటే అంత మంచిది. ప్యాకింగ్ చేసిన ఆహారాలు కూడా క్యాన్సర్ కారకాలే అంటున్నారు నిపుణులు. అల్ట్రా-ప్రాసెస్డ్ ప్యాక్డ్ ఆహారాలలో సంకలనాలు, ప్రిజర్వేటివ్‌లు, సోడియం, ట్రాన్స్ ఫ్యాట్‌లు అధికంగా ఉంటాయి. ఇవి వాపు, గట్ మైక్రోబయోమ్, జీర్ణ ,ఇతర క్యాన్సర్‌ల ప్రమాదాన్ని పెంచుతాయంట. అందుకే ప్యాకింగ్ చేసిన ఆహారాలకు చాలా దూరంగా ఉండాలంట. మద్యం సేవించడం ఆరోగ్యానికి హానికరం. అందుకే మద్యపానం, ధూమపానం చేయకూడదంటారు. అయితే అమెరికన్ క్యాన్సర్ సొసైటీ ప్రకారం, మితమైన ఆల్కహాల్ వినియోగం కూడా రొమ్ము క్యాన్సర్, కాలేయం, అన్నవాహిక,పెద్దప్రేగు క్యాన్సర్ల ప్రమాదాన్ని పెంచుతుందని తేలిందంట. అందుకే వీటికి దూరంగా ఉండటం చాలా మంచిదని చెప్తున్నారు నిపుణులు.

# ఈ నట్స్ బెనిఫిట్స్ తెలిస్తే షాక్ అవుతారు..



ఈ నట్స్ రెగ్యులర్‌గా తినడం వలన మెదడు పనితీరు మెరుగవుతుంది, కాగ్నిటివ్ ఫంక్షనింగ్ పెరుగుతుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం,సెలేనియం వలన మానసిక ఆరోగ్యం మెరుగవుతుంది, ఒత్తిడి తగ్గుతుంది. బ్రెజిల్ నట్స్‌లో సెలేనియం కంటెంట్ అధికంగా ఉంటుంది. సెలేనియం మరియు విటమిన్ ఈ వంటి యాంటీ ఆక్సిడెంట్లు బ్రెజిల్ నట్స్‌లో అధికంగా ఉంటాయి. దీని వలన ఫ్రీరాడికల్స్ తగ్గుతాయి. బ్రెజిల్ నట్స్‌లో ప్రోటీన్స్, ఫైబర్, సెలీనియం, కాపర్, మెగ్నీషియం, ఫాస్పరస్, జింక్, థయామిన్, విటమిన్ ఇ వంటి ఎన్నో పోషకాలు ఉన్నాయి. ముఖ్యంగా థైరాయిడ్‌కి ఎంతగానో హెల్ప్ అవుతుంది. బ్రెజిల్ నట్స్‌లో సెలేనియం అధికంగా ఉంటుంది. దీని వలన థైరాయిడ్ పనితీరు మెరుగవుతుంది. ఇమ్యూనిటీ పెరుగుతుంది. థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తిలో సెలీనియం ఎంతో కీలక పాత్ర పోషిస్తుంది. బ్రెజిల్ నట్స్ తినడం వలన ఈ థైరాయిడ్ పనితీరు మెరుగవుతుంది. విటమిన్ ఈ, ఇతర పోషకాలు బ్రెజిల్ నట్స్‌లో అధికంగా ఉండటం వలన చర్మం ఎంతో ఆరోగ్యంగా ఉంటుంది.బ్రెజిల్ నట్స్ శరీరంలో క్యాన్సర్ కణాలను నివారించడంలో కూడా ఎంతో మేలు చేస్తాయి. కొలెస్ట్రాల్ నియంత్రణకు కూడా ఇది చాలా మంచిది. ఇది శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతుంది. కాబట్టి, క్యాన్సర్ వంటి వ్యాధులని నివారించడంలో కూడా ఇది ఎఫెక్టివ్‌గా ఉంటుంది. బ్రెజిల్ నట్స్ తినటం వల్ల శరీరంలోని జీవక్రియని పెంచడంతో పాటు ప్రోటీన్లు పుష్కలంగా ఉండడం వల్ల కొవ్వుని తగ్గించడంలో కూడా ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. బ్రెజిల్ నట్స్ రెగ్యులర్‌గా తినడం వలన మెదడు పనితీరు మెరుగవుతుంది, కాగ్నిటివ్ ఫంక్షనింగ్ పెరుగుతుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం,సెలేనియం వలన మానసిక ఆరోగ్యం మెరుగవుతుంది, ఒత్తిడి తగ్గుతుంది. బ్రెజిల్ నట్స్‌లో సెలేనియం కంటెంట్ అధికంగా ఉంటుంది. సెలేనియం మరియు విటమిన్ ఈ వంటి యాంటీ ఆక్సిడెంట్లు బ్రెజిల్ నట్స్‌లో అధికంగా ఉంటాయి. దీని వలన ఫ్రీరాడికల్స్ తగ్గుతాయి.

# మారేడు పండు జ్యూస్

## - తాగితే ఎన్నో లాభాలు!



మారేడు పండులోని యాంటీ మైక్రోబియల్, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు చర్మంపై ఏర్పడిన దద్దులు, ఇన్ఫెక్షన్లను దూరం చేస్తాయి. మారేడు పండులో విటమిన్ ఎ ఉంటుంది. ఇది కంటి సంబంధ సమస్యలు రాకుండా కాపాడుతుంది. తద్వారా కంటిచూపు మెరుగ్గా ఉంటుంది. మారేడు పండులోని యాంటీ ఆక్సిడెంట్లు రక్తాన్ని శుద్ధి చేస్తాయి. అలాగే గుండె సంబంధ సమస్యలు రాకుండా కాపాడతాయి.ఉదయాన్నే ఖాళీ కడుపుతో మారేడు పండు జ్యూస్ తాగితే ఎన్నో లాభాలు! ఉదయాన్నే ఖాళీ కడుపుతో మారేడు పండు జ్యూస్ తాగడం వలన జీర్ణ క్రియ మెరుగుపడడమే కాకుండా మలబద్దక సమస్యను కూడా నివారిస్తుంది. మారేడు పండు జ్యూస్ షుగర్ లెవెల్స్ ను కంట్రోల్ లో ఉంచుతాయి. జీవక్రియ మెరుగు పరచడం లో మారేడు పండు జ్యూస్ ఎంతో ఉపయోగపడుతుంది. విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్స్ ఉండడం వలన మారేడు పండు జ్యూస్ ఇమ్యూనిటీ బూస్టర్ గా పనిచేస్తుంది. ఈ జ్యూస్ రోజు తాగడం వలన చర్మం ముడుతలు రాకుండా ,ప్రకాశవంతంగా ఉండేలా చేస్తుంది.మారేడు పండులో అదిక ఫైబర్ ఉంటుంది. ఇది మలబద్ధకాన్ని నివారించడంతో పాటు గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలు రాకుండా కాపాడుతుంది. మారేడు పండులోని యాంటీ ఇంఫ్లమేటరీ గుణాలు చర్మంపై మంట, వాపు వంటి సమస్యలను నివారిస్తాయి. తద్వారా మొటిమల నుంచి రక్షణ పొందవచ్చు. మారేడు పండులోని సమ్మేళనాలు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. తద్వారా అనేక రకాల ఇన్ఫెక్షన్లు రాకుండా కాపాడుకోవచ్చు. మారేడు పండులో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది వేడి వాతావరణంలో మీ శరీరం కోల్పోయిన లవణాలను తిరిగి అందించి బాడీని హైడ్రేట్ చేస్తుంది. మారేడు పండులోని యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఫ్రీ రాడికల్స్ వల్ల జరిగే నష్టం నుంచి కాపాడతాయి. అలాగే క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకుంటాయి. మారేడు పండులోని అధిక ఫైబర్ తొందరగా కడుపు నిండిన ఫీలింగ్ కలిగిస్తుంది. తద్వారా బరువు అదుపులో ఉంటుంది. మారేడు పండులోని యాంటీ మైక్రోబియల్, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు చర్మంపై ఏర్పడిన దద్దులు, ఇన్ఫెక్షన్లను దూరం చేస్తాయి. మారేడు పండులో విటమిన్ ఎ ఉంటుంది. ఇది కంటి సంబంధ సమస్యలు రాకుండా కాపాడుతుంది. తద్వారా కంటిచూపు మెరుగ్గా ఉంటుంది. మారేడు పండులోని యాంటీ ఆక్సిడెంట్లు రక్తాన్ని శుద్ధి చేస్తాయి. అలాగే గుండె సంబంధ సమస్యలు రాకుండా కాపాడతాయి.

## ఇందిరా మహిళా శక్తి చీరలతో

# సిరిసిల్ల కార్మికులకు చేతినిండా ఉపాధి

- గడువులోగా మొదటి చీర అందించాలి - రెండో ఆర్డర్‌కి సిద్ధమవ్వాలి
- బతుకమ్మ చీరల బకాయిలు రూ.280 కోట్లు చెల్లించాం
- రూ.50 కోట్లతో వేములవాడలో యార్న్ బ్యాంకు ఏర్పాటు
- చేనేత అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ
- ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే: ఆది శ్రీనివాస్





వేములవాడ, (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా వస్త్ర పరిశ్రమ కార్మికులకు ఉపాధి కల్పించడంలో భాగంగా ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తి ప్రాజెక్టు వేగంగా ముందుకెళ్తోందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం గణేశ్ నగర్‌లో మరమగ్గాల యూనిట్లను ఎమ్మెల్యే, చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్మికులతో వారు ప్రత్యక్షంగా ముచ్చటించారు. వారానికి రూ.4000 నుంచి రూ.5000 ఆదాయం పొందుతున్నామని కార్మికులు వెల్లడించగా, ప్రభుత్వం నుంచి మరింత మద్దతు అందిస్తామని హామీ ఇచ్చారు.ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ...సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను మళ్లీ బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ఇతర మంత్రులు ప్రత్యేక దృష్టి పెట్టారని వివరించారు. ఇందిరా మహిళా శక్తి చీరల కాంట్రాక్టులతో సుమారు 8 నెలల పాటు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు.

- బతుకమ్మ చీరల బకాయిలు రూ.280 కోట్లు చెల్లించాం
- వేములవాడలో రూ.50 కోట్లతో యార్న్ బ్యాంకు ప్రారంభించాం
- అవసరమైన యార్న్ అన్ని విధాలుగా అందుబాటులో ఉంచాం
- ఇతర ప్రభుత్వ శాఖల ఆర్డర్లను సిరిసిల్లకే మళ్ళిస్తున్నాం

సిరిసిల్ల కార్మికులు గతంలో ఉపాధి లేక ఇబ్బంది పడేవారని, ఇప్పుడు చేతినిండా పని ఉన్నదని పేర్కొన్నారు. ఇప్పుడున్న అవకాశాలను ఆసాములు, కార్మికులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కోరారు. బ్యాక్ బిల్లింగ్ సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.

# టీడీపీకి కోవర్టుగా వాసుపల్లి

**విశాఖపట్టణం :**మాజీ ఎమ్మెల్యే కదలికలు అనుమానాస్పదంగా ఉన్నాయా? ఆయన మాటలు ఇప్పుడే ఎందుకు తేడాగా వినిపిస్తున్నాయి? మామీద మీ పెత్తనం ఏంటి? ఎక్కువ చేస్తే? పార్టీ ఆఫీస్ మెట్లు కూడా ఎక్కబోమని ఎందుకు అంటున్నారు? చచ్చేదాకా వైసీపీలోనే ఉంటానని ఒకవైపు చెబుతూనే? మరోవైపు స్వరం మారుస్తున్న ఆ మాజీ ఎవరు? ఆయనకు వచ్చిన ఇబ్బంది ఏంటి? ఉత్తరాంధ్ర వైసీపీలో ఒక్కొక్కటిగా అసమ్మతి స్వరాలు పెరుగుతున్నాయా అంటే? అవును, అలాగే కనిపిస్తోందంటున్నారు పొలిటికల్ పండిట్స్. అందుకు తాజా ఉదాహరణగా? విశాఖ దక్షిణ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్‌ని చూపిస్తున్నారు. అంతకు ముందు సంగతి ఎలా ఉన్నా?. ఇటీవల వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణ వేదికగా ఆయన అన్న మాటలు, లేవనెత్తిన ప్రశ్నలు చర్చనీయాంశం అవుతున్నాయి. ఉత్తరాంధ్ర కో ఆర్డినేటర్ వ్యవస్థ పార్టీ అధినేతకు, తమకు మధ్య అడ్డుగోడగా మారిందన్న మాటల చుట్టూ రకరకాల విశ్లేషణలు పెరుగుతున్నాయి. గతంలో ఆ పోస్ట్‌లో ఉన్న విజయసాయిరెడ్డి చర్యలవల్ల ఒక్కో నియోజకవర్గంలో కనీసం 10వేల ఓట్లు కోల్పోయామన్న రాజకీయ సూత్రీకరణను తెరపైకి తెచ్చారు వాసుపల్లి. అలాంటి వ్యవస్థ ఇప్పటికీ అవసరమా?? అన్న అభిప్రాయంతో?. ప్రస్తుత కో ఆర్డినేటర్ కన్నబాబును కోట్ చేస్తూ? మాట్లాడ్డాన్ని కాస్త తేడాగానే చూస్తున్నాయట వైసీపీ వర్గాలు. ఇప్పుడు కూడా పాత పద్ధతులనే కొనసాగిస్తామని చెబితే? పార్టీ ఆఫీసులోకి కూడా అడుగు పెట్టబోనంటూ?. తీవ్రమైన వ్యాఖ్యలే చేశారు మాజీ ఎమ్మెల్యే. దీంతో వాసుపల్లి ఆలోచన ధోరణి వైసీపీ లో విస్తృత చర్చ జరుగుతోందట. ఓవైపు కూటమి ప్రభుత్వం ఏడాది వైఫల్యాలపై పోరాటానికి సమాయత్తం అవుతున్న టైంలో?. వాసుపల్లి లాంటి వాళ్ళు పాత చేదు జ్ఞాపకాలతోనే సహవాసం చేయడం ఏంటని మాట్లాడుకుంటున్నాయట పార్టీ వర్గాలు. ఇక్కడ టీడీపీతో పోలిక తీసుకురావడం మరింత ఇబ్బంది మారిందట వైసీపీ నాయకత్వానికి. వాసుపల్లి గణేష్ రాజకీయంగా ఎదిగింది, రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచింది టీడీపీలోనే. 2014, 2019లో విశాఖ దక్షిణ స్థానం నుంచి గెలిచారాయన. ఆ సమయంలో నేరుగా చంద్రబాబుతో మాట్లాడే అవకాశం ఉండేదని?కానీ? వైసీపీ అధికారంలో ఉన్నా?ప్రతిపక్షం లో కూర్చున్నా?. నియోజకవర్గ సమస్యల గురించి పార్టీ అధ్యక్షుడు జగన్‌కు నేరుగా రిపోర్ట్ చేసే అవకాశం లేకుండా పోయిందని, అదే అతిపెద్ద సమస్య అంటున్నారట ఈ మాజీ.వాస్తవానికి 2024 ఎన్నికల ఫలితాలు మిగిలిన నియోజకర్గాలతో పోలిస్తే వాసుపల్లికి అతిపెద్ద షాక్. జనసేన పోటీ చేయడం, ప్రత్యర్ధి వంశీకృష్ణ పొరుగు నియోజకవర్గం నుంచి రావడం, రెండు సార్లు గెలిచిన తన అనుభవం అన్నీ కలిసొచ్చి స్వల్ప మెజారిటీతో అయినా.. బయటపడతానని అనుకున్నారట ఆయనకానీ? ఆ అంచనాలను తల్లకిందులు చేస్తూ? ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్ 64వేలకు పైగా మెజార్టీతో గెలవడం చూసి వాసుపల్లి నిజంగానే షాకయ్యారన్నది లోకల్ వాయిస్. ఆ తర్వాతనే ఆయన పార్టీలోని అత్యంత కీలకమైన వ్యవస్థని టార్గెట్ చేస్తూ మాట్లాడటం యాధృచ్చికం కాకపోవచ్చని అంచనా వేస్తున్నారు విశ్లేషకులు. 2019లో టీడీపీ నుంచి గెలిచి ఏడాది కాలానికే జెండా పీకేశారు ఈ మత్స్యకార నేత. వైసీపీ అధినాయకత్వం సాదరంగా స్వాగతించినప్పటికీ నియోజకవర్గ రాజకీయాలు కంట్లో నలుసుగా మారాయట. అప్పటి వైసీపీ నేత, బ్రాహ్మణ కార్పొరే షన్ మాజీ చైర్మన్ సీతంరాజు సుధాకర్ వర్సెస్ వాసుపల్లిగా వ్యవహారం నడిచేది. అప్పటి పార్టీ ముఖ్యనేత విజయ సాయిరెడ్డి ప్రమేయంతోనే తాను ఇబ్బంది పడాల్సి వచ్చిందన్న అభిప్రాయం ఆయనలో ఉందట. ఇక ఎన్నికలకు ముందు సుధాకర్ పార్టీ మారిపోయి దక్షిణ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ అయ్యారు. ఇక దక్షిణ నియోజకవర్గం వైసీపీలో తనకు ఇబ్బంది లేదనుకుంటున్న టైంలో చేసిన తాజా వ్యాఖ్యలు ఇప్పుడు పార్టీలో కలకలం రేపుతున్నాయి. ఇప్పుడు ఆయన స్వరం ఎందుకు మారిందన్న చర్చలు జరుగుతున్నాయి. రాష్ట్రంలో అధికారం మారిన వెంటనే ఆయన తిరిగి కూటమికి దగ్గరవుతారని అనుకున్నారు అంతా. గణేష్ కుమార్ మాత్రం ప్రాణం వున్నంత వరకు వైసీపీలోనేనని తేల్చేశారు. అలాంటప్పుడు ఈ అసంతృప్త స్వరం ఎందుకంటే? అందుకు వేరే బలమైన కారణాలున్నాయన్న విశ్లేషణలు నడుస్తున్నాయి. విశాఖ దక్షిణంలో బలపడేందుకు మాజీ ఎమ్మెల్యే ద్రోణంరాజు శ్రీనివాస్ కుటుంబం ప్రయత్నం చేస్తోందట. అలాగే? ఒకరిద్దరు మాజీ ఎమ్మెల్యేలు కూడా యాక్టివేట్ అవుతున్నట్టు సమాచారం. వాళ్ళకు పార్టీలోని సీనియర్లు సహకరిస్తున్నారన్న అనుమానమే ఆయన అసహనానికి కారణం కావచ్చంటున్నారు. అందుకే కో ఆర్డినేటర్ వ్యవస్థను కూడా ప్రశ్నిస్తుండవచ్చన్నది ఓ వాదన. మొత్తం మీద వైసీపీలోని అత్యంత కీలకమైన వ్యవస్థ టార్గెట్‌గా వాసుపల్లి సంధించిన అసంతృప్తి అస్త్రం ఎన్ని మలుపులు తిరుగుతుందో చూడాలి.

# అక్కా, చెల్లెళ్ల మధ్య పెరిగిన దూరం

**కర్నూలు :** ప్రముఖ రాజకీయ కుటుంబానికి చెందిన ఆ అక్కచెల్లెళ్ళ మధ్య ఏదో జరుగుతోందా? ఇబ్బంది వచ్చినప్పుడు కూడా కనీసం ఒకర్ని ఒకరు పరామర్శించుకోలేనంత అగాధం పెరిగిపోయిందా? సినిమా, రాజకీయం కలగలిసిపోయినట్టుగా ఉండే ఆ సిస్టర్స్ ఎవరు? వాళ్ళ మధ్య సఖ్యత లేదన్న అనుమానాలు ఇప్పుడెందుకు వచ్చాయి? నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ ఎమ్మెల్యే, మాజీ మంత్రి భూమా అఖిలప్రియను వివాదాలు చుట్టుముడతాయో? లేక ఆమే వివాదాలను వెతుక్కుంటూ వెళ్తారో తెలీదుగానీ? ఎప్పుడూ ఏదోఒక వివాదాస్పద టాపిక్‌తో చర్చల్లో వుంటున్నారు ఆమె. ఆ పరంపరలోనే? తాజాగా వివాదం ఆమె ఖాతాలో పడింది. కాకుంటే? ఈసారి ఇది మరింత తీవ్రమైనది, రక్త సంబంధానికి సంబంధించినదని చెప్పుకుంటున్నారు నియోజకవర్గంలో. దొర్నిపాడు మండలం డబ్ల్యూ గోవిందిన్నెలో జరిగిన ఓ కార్యక్రమానికి వెళ్ళారు అఖిల. అక్కడే? అనుకోకుండా స్పృహ తప్పి పడిపోయారామె. గోవిందిన్నెలో మూలపెద్దమ్మ దేవర గండ దీపం మోశాక స్పృహ తప్పి పడిపోయారు ఎమ్మెల్యే. ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స చేసి నంద్యాల ఆసుపత్రికి తరలించారు. మరుసటి రోజు వరకు అన్ని పరీక్షలు చేయించుకొని ఎలాంటి అనారోగ్యం లేదని నిర్ధారించుకున్న తర్వాత డిశ్చార్జ్ అయ్యారామె. అటు మూల పెద్దమ్మ దేవర ఉత్సవాలకు అఖిలప్రియ సొంత చెల్లెలు మౌనిక, ఆమె భర్త మంచు మనోజ్ కూడా వచ్చారు. అఖిల పెదనాన్న భూమా బ్రహ్మానంద రెడ్డి ఆహ్వానం మేరకు వాళ్ళు కూడా ఉత్సవాలకు హాజరయ్యారట. కానీ? బ్రహ్మానంద రెడ్డి ఇంటికి అఖిలప్రియ వెళ్ళలేదు. అది వేరే సంగతి. ఇక అఖిల స్పృహ తప్పి పడిపోయిన సమయంలో మౌనిక దంపతులు కూడా అదే ఊళ్ళో ఉన్నారట. కానీ? వాళ్ళు అదేమీ పట్టించుకోకుండా? అమ్మవారి దర్శనం చేసుకొని వెళ్లిపోయారు. అఖిల స్పృహ తప్పి పడిపోయి ఒక రోజంతా ఆసుపత్రిలో వున్నా? సొంత చెల్లి దంపతులు పరామర్శించక పోవడం చర్చనీయాంశమైంది. ఎమ్మెల్యే అఖిలను మంత్రి ఫరూక్, ఇతర ముఖ్య నేతలు, ఆళ్లగడ్డ టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. అయినాసరే?. ఘటన జరిగినప్పుడు అక్కడికి దగ్గర్లోనే ఉన్న సొంత చెల్లి మౌనిక పరామర్శించకపోవడం ఏంటన్నది ప్రస్తుతం నంద్యాల పొలిటికల్ సర్కిల్స్‌లో బిగ్ క్వశ్చన్.ఆ మధ్య జరిగిన దివంగత భూమా శోభానాగిరెడ్డి వర్ధంతి కార్యక్రమానికి మౌనిక, మంచు మనోజ్ వెళ్లిన సందర్భంలోనూ అక్కచెల్లెళ్ళ మధ్య మాటలు లేవు. కేవలం భూమా ఘాట్ కు వెళ్లి నివాళులు అర్పించి అటు నుంచి ఆటే వెళ్లిపోయారు మౌనిక దంపతులు. అప్పుడు అఖిలప్రియ ఇంటికి వెళ్ళలేదట. రెండేళ్ల క్రితం కూడా ఇలాగే భూమా ఘాట్‌కు వెళ్లి అఖిలను కలవకుండానే మౌనిక దంపతులు వెళ్లిపోయారు. వాటన్నిటిని ఇప్పుడు జరిగిన తాజా ఎపిసోడ్‌తో పోల్చి చూసుకుంటున్నవాళ్ళు?. భూమా సిస్టర్స్ మధ్య సత్సంబంధాలు లేవా అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారట. కొన్నేళ్లుగా ఇద్దరూ కలిసిన సందర్భాలు కూడా లేవట. దీంతో గ్యాప్ గట్టిగా ఉందనే ప్రచారం ఊపందుకుంది. వాస్తవంగా? భూమా కుటుంబానికి సంబంధించి ఇది వ్యక్తిగత విషయమే అయినా? రాజకీయ, సినీ రంగంతో ఉన్న సంబంధాల కారణంగా చర్చనీయాంశం అవుతోంది.

అటు తనను పరామర్శించకుండానే మౌనిక, మనోజ్ దంపతులు వెళ్లిపోవడంపై అఖిలప్రియ కూడా ఆసక్తికర వ్యాఖ్యలు కూడా చేశారు. నేను కళ్ళు తిరిగి పడిపోయి హాస్పిటల్ లో ఉంటే? ఆ విషయం వదిలేసి పరామర్శలకు ఎవరు వచ్చారు, ఎవరు రాలేదని మాట్లాడుకోవడం కరెక్ట్ కాదంటూ అసంతృప్తి వ్యక్తం చేశారామె. అంతవరకు ఓకే అనుకున్నా?. చెల్లెలు తర్వాత ఫోన్లో అయినా పరామర్శించిందా అన్న విషయంలో మాత్రం క్లారిటీ ఇవ్వడంలేదు ఎమ్మెల్యే. ఈ విషయంలో మౌనిక వైపు వాదన మరోలా ఉందట. అఖిల ఆసుత్రిలో చేరే సమయానికి తాము అక్కడి నుంచి వచ్చేశామని, ఆమె పడిపోయిన విషయం తమకు తెలియదని మంచు మనోజ్ వ్యక్తిగత సిబ్బంది చెబుతున్నట్టు సమాచారం. మొత్తమ్మీద ఎమ్మెల్యే భూమా అఖిల అనారోగ్యం ప్రస్తుతం పొలిటికల్ కలర్ పులుముకుంటోంది. అక్క చెల్లెళ్ళ మధ్య ఏదో ఉందని ఊహాగానాలు పెరుగుతున్న క్రమంలో అలాంటిదేం లేదని ఇద్దరూ ఖండించకపోవడాన్ని ప్రత్యేకంగానే చూడాలంటున్నారు.

## తెలంగాణలో పోస్టుల భర్తీకి జాప్యం దేనికి..

**నల్గొండ :** తెలంగాణ కాంగ్రెస్ విషయంలో ఏఐసీసీ పెద్దలకు క్లారిటీ లేకుండా పోయిందా తొమ్మిది నెలల నుంచి పోస్ట్‌ల భర్తీలో ఎందుకు కన్ఫ్యూజ్ అవుతోంది అరకొర కమిటీతో ఇంకెన్నాళ్ళు బండి లాగిస్తారు? అత్యంత కీలకమైన పదవుల భర్తీకి ఇంకెన్నేళ్ళు పడుతుంది? పార్టీ పెద్దల మధ్య ఏకాభిప్రాయం కుదరడం లేదా? లెట్స్ వాచ్. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా?.మహేష్ గౌడ్‌ను నియమించిన ఏఐసీసీ ఆయనకి టీంని సమకూర్చడానికి తొమ్మిది నెలలు పట్టింది. అయినాసరే? ఇప్పటికీ పూర్తి స్థాయిలో పీసీసీ కమిటీ నియామకం జరగలేదు. కేవలం ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను మాత్రమే నియమించి చేతులు దులుపుకుంది పార్టీ అధిష్టానం. ఇంకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్స్, వర్కింగ్ ప్రెసిడెంట్స్, కార్యదర్శుల్ని నియమించాల్సి ఉంది. ప్రచార కమిటీ చైర్మన్‌ని కూడా నియమిస్తారని చెప్పుకున్నా? అదికూడా పెండింగ్‌లోనే ఉంది. ఈ పోస్ట్‌లన్నిటినీ ఎప్పుడు భర్తీ చేస్తారో కూడా ఇప్పటికీ క్లారిటీ లేదు. అటు అతి ముఖ్యమైన వర్కింగ్ ప్రెసిడెంట్స్ ఎంపిక కూడా పేచీలతో ఎప్పటికప్పుడు వాయిదా పడుతూనే ఉంది.

పార్టీ నాయకత్వానికి, సీనియర్ లీడర్స్‌కు మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో?.వర్కింగ్ ప్రెసిడెంట్స్ నియామకం కొలిక్కి రావడం లేదట.పార్టీ రాష్ట్ర నాయకత్వం సూచించిన ఓ పేరును ఆమోదించేందుకు ఇన్చార్జ్? ససేమిరా అంటున్నట్టు సమాచారం. అటు పార్టీ వర్కింగ్ ప్రెసిడింగ్ పోస్టుల్లో కూడా సామాజిక న్యాయం కోసం ప్రయత్నిస్తోందట అధిష్టానం. ఈ క్రమంలో ఎస్టీల నుంచి ఎంపీ బలరాం నాయక్, మరోనేత బెల్లయ్య నాయక్ పేర్లు పరిశీలనలో ఉన్నట్టు సమాచారం. మాదిగ సామాజిక వర్గం నుంచి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ పేర్లు పరిశీలనలో ఉన్నాయట.
ఇక రెడ్ల నుంచి రోహిత్ రెడ్డి పేరు దాదాపు ఖరారైనట్టు సమాచారం. ఇప్పుడు పేచీ అంతా మైనార్టీ విభాగం నుంచి ఎవరిని తీసుకోవాలన్న దగ్గరేనట. అట్నుంచి ఫయీం, ఫిరోజ్ ఖాన్‌తో పాటు మరో ఇద్దరి పేర్లు పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది. వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టుల్ని వీలైనంత త్వరగా భర్తీ చేసి ప్రజల్లోకి వెళితేనే? పార్టీకైనా, ప్రభుత్వానికైనా ఉపయోగమని, ఇక ఎంత ఆలస్యం అయితే? అంత నష్టం జరిగినట్టేనని అంటున్నాయి తెలంగాణ కాంగ్రెస్ శ్రేణులు.

## ఇప్పుడు కాకపోతే ఎప్పుడంటున్న

# జనసేన ఎమ్మెల్యేలు

**ఏలూరు:** 24 అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో తిరుగులేని ఆధిపత్యాన్ని చూపించింది జనసేన. జిల్లాలోని ఆరు సీట్లలో పోటీ చేసి అన్ని చోట్ల విజయం సాధించి కంచుకోటగా నిలబడింది. అలాంటి జిల్లాలో పార్టీ అధినేత ఆశించిందొకటి.. ఎమ్మెల్యేలు చేస్తున్నదొకటి అన్నట్టుగా తయారైందట పరిస్థితి. ఇక్కడి నుంచి తొలిసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికైన జనసేన నేతలు.. మళ్ళీ అవకాశం వస్తుందో లేదో? భవిష్యత్తు సంగతి మనకెందుకు, దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకుందామన్నట్టు ఆత్రంగా వ్యవహరిస్తున్నారట. గీత దాటుతూ? ఇప్పుడు కాకుంటే ఇంకెపుడు అన్నట్టుగా చేస్తున్న పనులు చూసి జనసేన నేతలే అవాక్కవుతున్నట్టు చెప్పుకుంటున్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుంచి తొలిసారి అసెంబ్లీకి వెళ్ళిన వారిలో నర్సాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ఉంగుటూరు శాసనసభ్యుడు పత్సమట్ల ధర్మరాజు ఉన్నారు. ఇక సీనియర్ నాయకుల లిస్టులో భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, నిడదవోలు ఎమ్మెల్యే కమ్ మంత్రి కందుల దుర్గేష్, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఉన్నారు.సీనియర్ల సంగతి పక్కనపెడితే పోలవరం, నర్సాపురం, ఉంగుటూరు ఎమ్మెల్యేల అనుచరులు మాత్రం దున్నేస్తున్నారన్న టాక్ ఉంది జిల్లాలో. ఏ పనిచేయాలన్నా, ఏ కాంట్రాక్ట్ దక్కించుకోవాలన్నా, మద్యం వ్యాపారం చేయాలన్నా? షాడోలుగా మారిన ఎమ్మెల్యేల అనుచరగణానికి భారీగా ముడుపులు చెల్లించుకోవాల్సి వస్తున్నట్టు చెప్పుకుంటున్నారు. మంచా చెడా అన్నదాంతో సంబంధం లేదు. పని ఏదైనా సరే?? ఫిక్స్ చేసిన పర్సంటేజ్ ముట్టజెపితే చాలు?. పూర్తి స్థాయిలో సహకరిస్తారట. ఆయా నియోజకవర్గాల్లో ఇది ఓపెన్ టాక్ అంటున్నారు. నరసాపురంలో ఓఎం బొమ్మిడి నాయకర్ సోదరుడితో సహా మరికొంత మంది నేతలు ప్రతి పనికీ? ఓ రేటు ఫిక్స్ చేస్తున్నారన్న ఆరోపణలు గట్టిగానే వినిపిస్తున్నాయి. ఇటీవల సివిల్ తగాదాల్లో సైతం ఎమ్మెల్యే మనుషులు తలదూర్చి సెటిల్మెంట్స్ చేయడం వివాదాస్పదమవుతున్నట్టు చెబుతున్నారు. నరసాపురం నియోజకవర్గంలో ఏ వ్యాపారం మొదలుపెట్టాలన్నా? ముందు నాయకర్‌కు కావాల్సిన వాళ్ళని కలిస్తేనే? పనవుతుందని, వాళ్ళకు సమర్పించుకోకుంటే? ఏ పనీ చేయలేరన్న ప్రచారం జోరుగా ఉంది. మట్టి తవ్వకాల విషయంలో జనసేన నేతల ఆగడాలపై? మిత్రపక్షం టీడీపీ నాయకులే ఫిర్యాదు చేసేవరకు వెళ్ళిందంటే? పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్ధం చేసుకోవచ్చన్నది లోకల్ వాయిస్. ప్రభుత్వ భూముల్లో అక్రమ తవ్వకాలు, తమ సామాజికవర్గానికి చెందిన వారితో సెటిల్మెంట్స్‌లాంటి ఆరోపణలు పెరుగుతున్నాయి. తొలిసారి ఎమ్మెల్యే అయిన నాయకర్ సలహాదారులు, సెటిల్మెంట్ చేసే బ్యాచ్‌తో పెద్ద కోటరీనే ఏర్పాటు చేసుకున్నారని జనసేన నేతలే గుసగుసలాడుకుంటున్నారట. ఇక పోలవరం విషయంలోనూ ఇదే పరిస్థితి.ఎమ్మెల్యే మనుషులమంటూ కొంతమంది అక్రమాలకు తెరలేపడంతో నియోజకవర్గంలో చులకన భావం ఏర్పడుతోందని తెగమధన పడిపోతున్నారట తెలుగు తమ్ముళ్ళు. జనసేన ఎమ్మెల్యే పనులు తమకు తలవంపులు తెస్తున్నాయన్నది వాళ్ళ వాదనగా తెలుస్తోంది. మొత్తం ఏడు మండలాల్లో ఎమ్మెల్యే షాడోస్‌ని పెట్టుకుని బీభత్సంగా వసూళ్ళకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు పెరుగుతున్నాయి. అయితే కొన్ని విషయాలపై ఎమ్మెల్యేకు అవగాహన తక్కువ ఉందని భావిస్తున్న కొందరు చోటామోటా నేతలు ఆయన దృష్టికి తీసుకురాకుండానే పర్సనల్‌గా పనులు చక్కబెట్టుకుంటూ? అందినకాడికి దోచుకుంటున్నారట. అటు ఉంగుటూరు నియోజకరర్గంలోనూ ఇదే పరిస్థితి ఉన్నట్టు చెప్పుకుంటున్నారు.తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన పత్సమట్ల ధర్మరాజు చుట్టూ చేరిన ఆయన సొంత సామాజికవర్గ నేతలు?. పోలీసులు, ఇతర అధికార యంత్రాంగాన్ని చేతిలో పెట్టుకుని అక్రమ చేపల చెరువులు నిర్వహిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఏడాది గడిచినా ఎమ్మెల్యేలకు కొన్ని శాఖలపై పట్టు రాకపోవడం? షాడోలకు వరంగా మారిందని, ఎమ్మెల్యేల పేరుతో వాళ్ళే ఆదేశాలిస్తూ?. తమ పబ్బం గడుపుకుంటున్నట్టు చెప్పుకుంటున్నారు. తీరా అవినీతి ఆరోపణలు వచ్చేసరికి ఆ నిందలన్నీ ఎమ్మెల్యేలపై పడుతున్నాయట. ఈ విషయంలో తెలిసి కూడా వాళ్ళేమీ చేయలేకపోతున్నట్టు ప్రచారం జరుగుతోంది. డ్యామేజ్ జరిగిపోతున్నా? నాయకులు సీరియస్ యాక్షన్ తీసుకోకపోవడానికి కారణాలు అనేకం ఉన్నట్టు తెలుస్తోంది. తాము పట్టుకోల్పోతే? ఆ స్థానంలో టిడిపి నేతలు ఎక్కడ అజమాయిషీ చెలాయిస్తారోనన్న భయం ఉందని, అందుకే? ఏదైతేనేం? నడిచేదేదో నడవనీ? మనది మనకి వస్తోంది కదా అనుకుంటున్నట్టు సమాచారం. కానీ? ఆ ఉదాసీనతవల్ల పార్టీకి చెడ్డపేరు వస్తున్నట్టు ఫీలవుతోంది కేడర్. ఈ డ్యామేజ్ కంట్రోల్‌కి హైకమాండ్ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందో చూడాలి మరి.

## ఏడాది సంబురాల్లో కనిపించని కమలం

**విజయవాడ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయింది. ఈ ఏడాది కాలంలో జరిగిన పాలనపై రాష్ట్ర ప్రభుత్వం సంబరాలకు సిద్ధమైంది. ప్రధానంగా ప్రజలను కలుసుకోవడం ప్రజల సంతృప్తిని లెక్క వేసుకోవడం వారికి అనుకూలంగా మళ్లీ కార్యక్రమాలు నిర్వహించడం అనేది రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం. అయితే కూటమి పార్టీలుగా విజయం దక్కించుకున్న వాటిలో బీజేపీ కీలకమైంది.

కేంద్రంలో ఈరోజు మోడీ ప్రభుత్వం ఏర్పడడానికి రాష్ట్రంలో ఏర్పడిన చంద్రబాబు ప్రభుత్వం అత్యంత ముఖ్యమైనది. ఇది అందరికీ తెలిసిందే.ఇలాంటి సమయంలో కేంద్రంలో కూటమి ప్రభుత్వాన్ని బలపరుస్తున్న చంద్రబాబుకు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాన్ని బలపరచాలన్నటువంటి ఆలోచన బిజెపికి రాకపోవడం చాలా శోచనీయం. ఎందుకంటే రాష్ట్రంలో ప్రభుత్వం ఏడాదిపాలనపై కార్యక్రమాలను నిర్వహిస్తున్నా.. బిజెపి నాయకులు ఎక్కడా కనిపించడం లేదు. ముఖ్యంగా తల్లికి వందనం వంటి పథకాన్ని అమలు చేసినప్పుడు కూడా దీనిపై ఒక్కరంటే ఒక్కరు కూడా స్పందించలేదు.

దీనివల్ల అనేకమంది మహిళలకు లబ్ధి జరుగుతోందని ఒక ప్రెస్ మీట్ గాని ఒక ప్రకటన గాని విడుదల చేయలేదు.అలాగే పింఛన్ల పెంపు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం వంటి వాటిపై కూటమీ పాలకులు ఒకవైపు ప్రకటనలు చేస్తున్న బిజెపి పక్షాన ఎవరు నోరు ఎత్తటం లేదు. మరి దీన్ని ఎలా చూడాలి? ఏ విధంగా అర్థం చేసుకోవాలి అంటే రేపు ఏదైనా ప్రజల్లో అసంతృప్తి రగిలి అసంతృప్తి కారణంగా విమర్శలు చేస్తే మా తప్పులేదు అని తప్పించుకునే దారి బిజెపిలో కనిపిస్తోందా? లేకపోతే రేపు రాష్ట్ర ప్రభుత్వం అప్పులు చేస్తే దానికి మాకు సంబంధం లేదు మేము నిమిత్త మాత్రులం అని తప్పించుకునే దారి కనిపిస్తోందా అంటే అవునని అంటున్నారు పరిశీలకులు.కూటమి ప్రభుత్వంలో ఏం చేసినా అది మూడు పార్టీలకు వర్తిస్తుంది. రేపు ఓట్లు అడిగే విధానాన్ని పరిశీలిస్తే మూడు పార్టీల పరంగానే ప్రజల్లోకి వెళ్లాలి. మూడు పార్టీల పరంగానే ప్రజలను ఓట్లు అభ్యర్థించాలి. ఈ విషయంలో బిజెపి నాయకులు అనుసరిస్తున్న ధోరణి ప్రధానంగా చర్చగా మారింది. ఇది సరికాదని ప్రజల్లోకి రావాలనేది కూటమి పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు సూచిస్తున్నారు. నిజానికి గత ఎన్నికల్లో విజయం ఎలా ఉన్నా వచ్చే ఎన్నికల నాటికి ఈ ఐదేళ్ల పాలనను చూసి మాత్రమే ప్రజలు ఓటేస్తారు తప్ప జగన్ పై విమర్శలు చేయడం ద్వారా ఓట్లు ఎంతవరకు పడతాయి అనేది చూడాలి.కాబట్టి మళ్ళీ ఎన్నికల్లో విజయం దక్కించుకోవాలన్నా.. మళ్లీ ఎన్నికల్లో మెజారిటీ ఓట్లు సాధించాలన్నా కూడా అందరూ కలిసికట్టుగా సంయుక్తంగా ప్రజల మధ్య ఉండడం ప్రజల సమస్యలు పట్టించుకోవడం ముఖ్యం. సంతృప్తిని కూడా అంచనా వేసుకోవడం వంటివి బిజెపి నాయకులు కూడా చేయాల్సిన అవసరం ఉందనేది పరిశీలకులు చెబుతున్న మాట. మరి కమల నాథులు ఏమంటారో చూడాలి.

# పహల్గమ్‌లో పెరుగుతున్న రద్దీ

**శ్రీనగర్ :**జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తరువాత అక్కడి పర్యాటక ప్రదేశాలన్నీ మూతపడ్డాయి. భద్రతా చర్యల కారణంగా మూసివేసిన పర్యాటక ప్రాంతాలను జమ్మూకశ్మీర్ ప్రభుత్వం మళ్లీ తెరిచింది. దాదాపు రెండు నెలల తర్వాత పహల్గామ్ పరిసర ప్రాంతాల్లో పర్యాటకుల రద్దీ కనిపిస్తోంది. రహదారులపై వాహనాలు తిరుగుతున్నాయి. మార్గమధ్యంలో ప్రజలు ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ సెల్ఫీలు దిగుతున్నారు. పహల్గాంతో సహా చుట్టు పక్కల ప్రాంతాలకు పర్యాటకుల తాకిడి పెరిగింది.

పర్యాటకుల రద్దీతో పలు చోట్ల వాహనాల రద్దీ ఏర్పడింది. పర్యాటక శాఖ పునరుద్ధరణకు చర్యలు వేగవంతం చేసింది. జమ్మూ-కశ్మీర్‌లో ఎలాంటి వాతావరణ పరిస్థితులు ఉన్నప్పటికీ ఎప్పుడూ పర్యాటకులతో రద్దీగా ఉండేది. అక్కడి స్థానికులు దాదాపు టూరిజం మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. కానీ, ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రవాద దాడి కాశ్మీర్ లోయలోని పర్యాటక రంగాన్ని తీవ్రంగా దెబ్బతీసింది.

గతంలో మాదిరిగా ప్రస్తుతం పర్యాటకుల రావడంలేదని స్థానికులు చెబుతున్నారు. ఈనెల 17 నుంచి మూసివున్న ప్రాంతాలను తిరిగి పర్యాటకుల సందర్శనార్థం అనుమతిస్తే కొంత మేర పరిస్థితి మెరుగవుతుందని అక్కడి స్థానికులు, చిరు వ్యాపారులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# నటించడమే రాదన్నారు..

## విమర్శలతోనే పట్టుదల పెరిగిందన్న అనుపమ

సొగసైన అందంతో కుర్రాళ్ల హృదయాలని దోచుకుంటున్న అందాల ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్. ప్రధానంగా తెలుగు, మలయాళం, తమిళ చిత్రాలలో నటిస్తోంది. 18 ఫిబ్రవరి 1996 న కేరళలోని ఇరింజలకుడాలో జన్మించిన అనుపమ తన నటనా జీవితాన్ని 2015 లో విడుదలైన "ప్రేమమ్" అనే మలయాళ చిత్రంతో ప్రారంభించింది. 2016 లో అనుపమ "అ ఆ" చిత్రంతో తెలుగు తెరకు పరిచయమయ్యారు. ఈ చిత్రంలో ఆమె నాగవల్లి పాత్రను పోషించి, తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్నారు . తాజాగా నటి అనుపమ పరమేశ్వరన్ తన కెరీర్ ప్రారంభ దశలో ఎదుర్కొన్న విమర్శలు, ట్రోలింగ్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది.మలయాళంలో తాను ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ'. ఈ చిత్రానికి ప్రవీణ్ నారాయణన్ దర్శకత్వం వహిస్తున్నారు. సీనియర్ నటుడు సురేశ్ గోపి ముఖ్య పాత్రలో నటిస్తున్నారు. థ్రిల్లర్ నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ చిత్రం జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంతో మలయాళ ప్రేక్షకులను కొత్త కోణంలో మెప్పిస్తానని అనుపమ అంటుంది. ఇక ఈ మూవీ ప్రచార కార్యక్రమంలో భాగంగా, అనుపమ తన వ్యక్తిగత అనుభవాలను పంచుకున్నారు. కెరీర్ తొలినాళ్లలో మంచి నటి కాదంటూ నేను తీవ్ర విమర్శలు, ట్రోలింగ్ ఎదుర్కొన్నాను. ఆ విమర్శలు మొదట్లో చాలా బాధించాయి. అవే తనలో నమ్మకాన్ని పెంచాయని, నటిగా ఎదగాలన్న కసిని పెంచాయని చెప్పుకొచ్చింది అనుపమ.కోవిడ్ కాలంలో తాను వ్యక్తిగత, వృత్తిపరమైన సవాళ్లు ఎదుర్కొన్నట్టు పేర్కొంది.అప్పట్నుంచి కథల ఎంపిక విషయంలో మరింత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని గ్రహించిందట. ప్రేక్షకులకు చేరువయ్యే బలమైన కథలవైపు దృష్టి సారించాలనే నిర్ణయానికి వచ్చినట్టు అనుపమ స్పష్టం చేసింది. దర్శకుడు ప్రవీణ్ నారాయణన్ తనపై నమ్మకాన్ని ఉంచి 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' లాంటి ఆసక్తికర చిత్రంలో అవకాశం ఇవ్వడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు అనుపమ.ఈ నేపథ్యంలో తనను ఎల్లప్పుడూ సపోర్ట్ చేస్తున్న అభిమానులతో పాటు, విమర్శించిన వారికి కూడా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వారి విమర్శలే నన్ను ధృడంగా మార్చాయి అని అనుపమ పేర్కొంది.

## తెలుగులో నాయికగా

# అరంగేట్రం



తమిళంలో కథానాయికగా మంచి పేరు తెచ్చుకుంది అమ్ము అభిరామి. రాక్షసన్, అసురన్ వంటి చిత్రాల్లో ఆమె నటన మెప్పించింది. తాజాగా ఈ భామ రాజ్‌తరుణ్ జోడీగా తెలుగులో అరంగేట్రం చేస్తున్నది. విజయ్ మిల్టన్ దర్శకత్వంలో తెలుగు, తమిళ భాషల్లో రఫ్‌నోట్ ప్రొడక్షన్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నది. 'సక్సెస్‌ఫుల్ గోలీసోడా ఫ్రాంచైజీలో భాగంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. అమ్ము అభిరామి పాత్ర భావోద్వేగభరితంగా సాగుతుంది. కథాగమనంలో ఆమె పాత్ర కీలకంగా ఉంటుంది. తెలుగులో అమ్ము అభిరామికు బ్రేక్‌నిచ్చే చిత్రమవుతుంది' అని దర్శకుడు విజయ్ మిల్టన్ తెలిపారు.



# అతనిలో అన్నీ ఇష్టమే!

నిప్పు లేనిదే పొగరాదు.. మౌనం అర్ధ అంగీకారం.. ఈ ఉవాచలు విజయ్ దేవరకొండ, రష్మికలకు సరిగ్గా సరిపోతాయి. వెకేషన్స్ అంటూ విదేశాలకు చెందిన లొకేషన్లలో వీళ్ల ఫొటోలు విడివిడిగా సోషల్ మీడియాలో దర్శనమిస్తుంటాయి. కానీ కలిసి వెళ్లినట్టు మాత్రం ఎక్కడా కనిపించరు. ప్రేమ, పెళ్లి ప్రస్తావన తెస్తే ఇద్దరూ నర్మగర్భంగానే సమాధానాలిస్తుంటారు. అంతేతప్ప ఇద్దరి మధ్య అనుబంధం ఉందనిగానీ, లేదని గానీ చెప్పరు. ఇరు కుటుంబాల మధ్య రాకపోకలు బాగుంటాయి.సత్సంబంధాలూ కూడా గట్టిగానే ఉంటాయి. కానీ పెళ్లి గురించి మాత్రం నోరు మెదపరు. వీటిని బట్టి ఏం అర్థం చేసుకోవాలో తెలియక సమమతమైపోతుంటారు అభిమానులు. అయితే.. ఆదివారం జరిగిన 'కుబేర' వేడుకలో యాంకర్ సుమ అడిగిన ప్రశ్నలకు సమాధానాలిస్తూ అనుకోకుండా రష్మిక ఓపెనైంది. దీంతో క్లారిటీ ఇచ్చేసిందంటూ చంకలు గుద్దుకుంటున్నారు నెటిజన్లు. వివరాల్లోకెళ్తే.. 'కుబేర' వేడుకలో సుమ అక్కడున్న సెలబ్రిటీలను కొన్ని ర్యాండమ్ క్వశ్చన్స్ అడిగింది.ఈ క్రమంలో రష్మికకు కొందరు హీరోల పేర్లు చెప్పి, వీరిలో నచ్చిన అంశాలేంటి? అనడిగితే.. నాగార్జున, ధనుష్, బన్నీల గురించి తన అభిప్రాయాలను వ్యక్తం చేసింది రష్మిక. చివరిగా సుమ అడగాల్సిన పేరునే అడిగేసింది. అదే.. 'విజయ్ దేవరకొండ'. ఆ పేరు వినగానే రష్మిక అందంగా నవ్వుతూ.. 'తనలో అన్నీ ఇష్టమే.. ఎవ్రీథింగ్..' అంటూ 'తనంతా నాకే కావాలి..' అన్నట్టు సమాధానమిచ్చింది. దాంతో అభిమానుల కేరింతలతో ఆడిటోరియం దద్దరిల్లిపోయింది.

# 'థగ్ లైఫ్' విడుదల

## కర్ణాటక ప్రభుత్వానికి సుప్రీంకోర్టు వార్నింగ్!




అగ్ర కథానాయకుడు కమల్ హాసన్ నటించిన 'థగ్ లైఫ్' సినిమా విడుదలకు సంబంధించి కర్ణాటక ప్రభుత్వంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ సినిమా విడుదలను అడ్డుకుంటామంటూ కొన్ని సంఘాలు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఈ విషయంపై సుప్రీంకోర్టు మాట్లాడుతూ.. ఆగ్రహం వ్యక్తం చేసింది. సినిమా విడుదలని ఆపుదామని గుంపులు, అరాచక శక్తులు వీధుల్లోకి వచ్చి గొడవలు సృష్టిస్తే వాటిని అనుమతించబోమని తెలిపింది. సెన్సార్ బోర్డు అనుమతి పొందిన ఏ సినిమానైనా విడుదల చేయాల్సిందేనని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ విషయంపై కర్ణాటక ప్రభుత్వం రేపటిలోగా స్పందించాలని ఆదేశించింది.'థగ్ లైఫ్' సినిమా విడుదలను కర్ణాటకలో అడ్డుకుంటున్నారని, థియేటర్లకు బెదిరింపులు వస్తున్నాయని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. గతంలో కమల్ హాసన్ కన్నడ భాషపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఈ సినిమాను నిషేధిస్తున్నట్లు ప్రకటించింది. దీనిపై చిత్ర యూనిట్ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించగా, కమల్ క్షమాపణ చెబితే సమస్య పరిష్కారమవుతుందని కోర్టు సూచించింది. అయితే కమల్ క్షమాపణ చెప్పడానికి నిరాకరించడంతో, ఈ వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది.ఈరోజు విచారణ సందర్భంగా జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన ధర్మాసనం "ప్రతి సినిమాకు సెన్సార్ బోర్డు అనుమతి లభించిన తర్వాత, దానిని విడుదల చేయాలి. ఒత్తిళ్లకు తలొగ్గడం, వీధుల్లో గొడవలు సృష్టించడానికి అనుమతించడం చట్టబద్ధమైన పాలనకు విరుద్ధం అని తీవ్రంగా మందలించింది. కర్ణాటకలో ఈ విషయమై పెండింగ్‌లో ఉన్న కేసును సుప్రీంకోర్టుకు బదిలీ చేసుకోవాలని కూడా ఆదేశించింది. కర్ణాటకలో సినిమా విడుదలకు ఎదురైన ఈ అడ్డంకులు, చిత్ర కలెక్షన్లపై ప్రభావం చూపాయని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. సుప్రీంకోర్టు తాజా ఆదేశాలతో 'థగ్ లైఫ్' కర్ణాటకలో విడుదలయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు. తదుపరి విచారణ రేపు జరగనుంది.

# కావాలనే ప్రచారం చేశారు!



అందంతో పాటు చలాకీ నటనతో నాటి యువతరం కలల రాణిగా భాసిల్లింది జెనీలియా. వివాహానంతరం సెలెక్టివ్‌గా సినిమాలు చేస్తున్న జెనీలియా.. తాజా చిత్రం 'సితారే జమీన్ పర్'లో కీలక పాత్రను పోషించింది. ఈ నెల 20న ప్రేక్షకుల ముందుకురానుందీ చిత్రం. ఈ సందర్భంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో దాదాపు 14 ఏళ్ల క్రితం వచ్చిన తన పెళ్లి పుకార్లపై స్పందించింది. నటుడు జాన్ అబ్రహంతో జెనీలియా పెళ్లి జరిగిందని, సెట్‌లోనే వారిద్దరు పెళ్లాడారని అప్పట్లో బాగా ప్రచారం జరిగింది.అయితే ఆ తర్వాత ఏడాదే బాలీవుడ్ హీరో, తన స్నేహితుడు రితేశ్ దేశ్‌ముఖ్‌తో వివాహ బంధంలోకి అడుగుపెట్టింది జెనీలియా. దాంతో ఆ పుకార్లకు చెక్ పడింది. కాగా అప్పటి వదంతులపై తాజా ఇంటర్వ్యూలో జెనీలియా మాట్లాడుతూ 'కొంతమంది కావాలనే ఆ వార్తలను సృష్టించారు. వారెవరో కూడా నాకు తెలుసు. సెట్‌లో అనుకోకుండా మా పెళ్లి జరిగిందని విస్తృతంగా ప్రచారం చేశారు. అలా ఎందుకు చేశారో ఇప్పటికీ అర్థం కాదు' అని సమాధానమిచ్చింది జెనీలియా.

# ఈసారి కుటుంబ కథలో.. రవితేజ



గత కొన్నేళ్లుగా యాక్షన్, మాస్ సినిమాలు చేస్తున్న హీరో రవితేజ తాజాగా ఓ ఫ్యామిలీ కథలో నటిస్తున్న విషయం తెలిసిందే. కిషోర్ తిరుమల దర్శకత్వంలో సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ సినిమా ఇటీవలే లాంఛనంగా ప్రారంభమైంది. ఆర్‌టీ76 వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రం సోమవారం సెట్స్‌పైకి వెళ్లింది. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా వేసిన సెట్‌లో రవితేజతో పాటు ఇతర ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు.రవితేజ శైలి కామెడీ, మాస్ అప్పీల్ కలబోసిన చక్కటి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఇదని, ఈ సినిమా కోసం ఆయన సరికొత్త మేకోవర్‌తో సిద్ధమయ్యారని చిత్రబృందం పేర్కొంది. వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ చిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: భీమ్స్ సిసిరోలియో, నిర్మాణ సంస్థ: ఎల్‌ఎల్‌వీ సినిమాస్, రచన-దర్శకత్వం: కిషోర్ తిరుమల.

# ప్యారడైజ్ లక్ష్యానికి అనుకోని బ్రేకులు



న్యాచురల్ స్టార్ నాని కెరీర్ లోనే అతి పెద్ద ప్యాన్ ఇండియా మూవీగా రూపొందుతున్న ది ప్యారడైజ్ ముందు లాక్ చేసుకున్న విడుదల తేదీ మార్చ్ 26. ఒక రోజు గ్యాప్ తో రామ్ చరణ్ పెద్ది వస్తున్నా సరే వెనక్కు తగ్గకూడదని తొలుత నిర్ణయించుకున్నారు. కానీ తాజా పరిణామాలు ప్యారడైజ్ కు బ్రేక్స్ లా మారుతున్నాయని ఇన్ సైడ్ టాక్. ఇప్పటికే కొంత భాగం షూటింగ్ జరిగినప్పటికీ ఇంకొందరు కీలక ఆర్టిస్టుల డేట్లు అందుబాటులో లేకపోవడంతో పాటు సెట్ వర్క్ మరింత మెరుగు పరచాలనే ఉద్దేశంతో చిన్నవిరామం ఇచ్చారని, తిరిగి జూలై లేదా ఆగస్ట్ లో పునఃప్రారంభమవుతుందని అంతర్గత సమాచారం.ఒకవేళ ఇది నిజమైతే ప్యారడైజ్ మార్చ్ లో రావడం కష్టం. వేసవికి వెళ్లిపోవాల్సి ఉంటుంది. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల వేగంగా తీయడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ పరిస్థితులు దానికి సహకరించడం లేదని వినికిడి. నాని కూడా ఎలాంటి కమిట్ మెంట్స్ లేకుండా పూర్తిగా దీనికే అంకితమవుతున్నాడు. బయట ప్రచారం జరుగుతున్నట్టు ఇంకా ఓటిటి డీల్ కాలేదని తెలిసింది. నెట్ ఫ్లిక్స్ రెడీగా ఉన్నా రేట్ విషయంలో కంక్లూజన్ కు రాలేదని అంటున్నారు. చాలా ముఖ్యమైన పాత్రకు మోహన్ బాబుని తీసుకున్నారనే వార్త కూడా అధికారిక ధృవీకరణ దక్కించుకోలేదు. నెలల తరబడి ఇది గాసిప్ గానే ఫిలిం నగర్ వర్గాల్లో తిరుగుతోంది. ఒకరకంగా చెప్పాలంటే భారీ పొటెన్షియల్ ఉన్న పెద్ది, ది ప్యారడైజ్ లు క్లాష్ లేకుండా సోలోగా రావడమే మంచిది. ఒకపక్క పెద్దిని దర్శకుడు బుచ్చిబాబు పరుగులు పెట్టిస్తున్నారు. ఇంకా చాలా టైం ఉన్నప్పటికీ పోస్ట్ ప్రొడక్షన్, ప్రమోషన్లకు ఎక్కువ సమయం దొరికేలా చూసుకుంటున్నారు. హైప్ పరంగా చూస్తే దీని మీద విపరీతమైన బజ్ వచ్చేసింది.

## కిడ్నీ రోగికి నగదు రూ. 9 వేలు
# ఆర్థికసాయం అందజేత

**- 98 ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్**



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** కరీంనగర్‌కు చెందిన కిడ్నీ రోగి పులి కవితకు "98 ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్" నుండి 9 వేలు రూపాయల ఆర్థికసాయాన్ని అందజేశారు. గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆమెకు మూడుసార్లు డయాలసిస్ చేయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇందుకోసం అవసరమైన మొత్తం కోసం బాధిత కుటుంబ సభ్యులు ట్రస్ట్ సభ్యులను సంప్రదించగా, తక్షణమే స్పందించారు. హైదరాబాద్‌లో ఉంటున్న కవితకు ట్రస్ట్ సభ్యులు రూ. 9వేలు ఆన్‌లైన్ విధానం ద్వారా అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ, "భవిష్యత్తులో ఎవరికైనా ఆరోగ్య, ఆర్థిక అవసరాలుంటే, 98 ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ముందుంటుందని, మానవతా దృక్పథంతో సేవలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు హింగే శివం, బాయి సుమన్ శర్మ, తదితర ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

**సంప్రదించాల్సిన నెంబర్లు:** విరాళాలు అందించాల్సిన దాతలు 98 ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ 95737 68834 హింగే శివం: 99890 60856, బాయి సుమన్ శర్మ: 94906 36736 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

## వికసిత్ భారత్ సంకల్ప సభలో మోదీ పాలన విజయాలు ప్రజలకు వివరణ

**- భాజపా వేములవాడ అర్బన్ మండలాధ్యక్షులు : బుర్ర శేఖర్ గౌడ్**



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ అర్బన్ మండలంలోని నంది కమాన్ చౌరస్తాలో మంగళవారం వికసిత్ భారత్ సంకల్ప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ అర్బన్ మండల అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పథకాలపై కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ మాట్లాడుతూ"గత 11 సంవత్సరాలుగా ప్రధానిగా సేవలందిస్తున్న నరేంద్ర మోదీ అనేక సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పథకాలను అమలు చేశారు," అని పేర్కొన్నారు.

**ముఖ్యంగా:**
- గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా 81 కోట్ల మందికి ఉచిత రేషన్ బియ్యం
- ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా 4 కోట్లకు పైగా ఇళ్ల ?నిర్మాణం
- హర్ గర్ జల్ యోజన ద్వారాలి 15 కోట్ల గ్రామీణ కుటుంబాలకు నల్లా కనెక్షన్లు
- సురక్ష భీమా యోజన ద్వారా 51 కోట్లకు పైగా ప్రజలకు భీమా
- స్వనిధి యోజన ద్వారా 68 లక్షల వ్యాపారులకు పూచీకత్తు లేని రుణాలు.
- కిసాన్ సమ్మన్ నిధి ద్వారా రైతులకు ?6000 చొప్పున రూ.3.7 లక్షల కోట్ల పంపిణీ
- ఫసల్ భీమా యోజన ద్వారా రూ.1.75 లక్షల కోట్లకు పైగా భీమా క్

**క్లైములు.** అలానే కేంద్రం నిధులతో నిర్మితమైన సిసి రోడ్లు, ఇందిరమ్మ ఇళ్లకు సహాయాన్ని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తాము చేసినట్లు తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. ప్రధాని మోదీ అభివృద్ధిని గుర్తించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీకి మద్దతు ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సభలో భాజపా నాయకులు నర్సింగోజు శంకర్, గుండెకర్ల లక్ష్మణ్, గొనె భాస్కర్, రేగుల పర్శరం, ఎరుగోక్కుల రమేష్, రెడ్డవేణి శ్రీనివాస్, కొలనూరి సంజీవరెడ్డి, పోచంపల్లి భాను, ముదం శ్రీనివాస్, కంసాని రాము, దామోదర్ రెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు నష్టపరిహారం పంపిణీ

**- ఇప్పటివరకు 150 మందికి చెక్కులు అందజేత**

**- జిల్లా కలెక్టర్ : సందీప్ కుమార్ ఝా**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బ్రిడ్జి నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయం వరకు రోడ్డు విస్తరణ పనుల్లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు నష్టపరిహారం చెక్కులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, వేములవాడ ఆర్డీఓ రాధాబాయి పంపిణీ చేశారు. ఇప్పటివరకు 150 మందికి నష్టపరిహారం అందించినట్లు ఆర్డీఓ తెలిపారు. ఇంకా చాలా మంది చెక్కులు తీసుకునేందుకు సుముఖంగా ఉన్నారని, అతి త్వరలో వారికి కూడా పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన మధిర బీజేపీ నాయకులు

**మధిర:** బీజేపీ ఆధ్వర్యంలో నరేంద్ర మోదీ 11 సంవత్సరాల పరిపాలన సందర్భంగా జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆదేశాల మేరకు మధిర మండల బీజేపీ అధ్యక్షులు గడ్డం శ్రీహరి చౌదరి ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని ఆత్కూరు గ్రామంలో 195వ బూత్ లో మరియు దెందుకూరు గ్రామంలో 207, 208 బూత్ లలో మొక్కలు నాటడం జరిగింది. మోడీ పరిపాలనలో దేశం అభివృద్ధి చెందుతున్న విధానాన్ని ప్రజలకు వివరిస్తూ అభివృద్ధికి నిదర్శనంగా గ్రామాలలో మొక్కలు నాటడం జరిగింది.

## పివైఎల్ ఖమ్మం డివిజన్ నూతన కమిటీ ఎన్నిక

**ఖమ్మం :** రఘునాథపాలెం మండలం పెద్ద ఈర్లపూడి గ్రామంలో జరిగిన పివైఎల్ ఖమ్మం డివిజన్ జనరల్ కౌన్సిల్స్ లో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పివైఎల్ ఖమ్మం డివిజన్ నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ఇస్లావత్ రమేష్, సిహెచ్ ధరణ్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాటోత్ ప్రేమ్ సింగ్, ఎన్. వి రాకేష్ అభినందనలు తెలిపారు. యువత, ప్రజా సమస్యలపై మరింత కృషి చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

# "3 చోర్ సే"77" సెల్ ఫోన్స్ రికవరీ : జీకేఎం.ఏసిపి

- దృష్టి మళ్లించి దొంగతనాలు,
- అంతరాష్ట్ర ముఠాలకు కళ్లెం వేసిన పోలీసులు
- వాహన దారులే, ప్రయాణికులే లక్ష్యంగా సెల్ ఫోన్స్ దొంగతనాలు
- కొత్త తరహా చోరీలకు కేరాఫ్ అడ్రస్ గా మారిన వడిస్స గ్యాంగ్
- దొంగల భాగవతం సీసీ కెమెరాల్లో బహిర్గతం.

-బోయిన్ పల్లి తాండ్ బండ్ చౌరస్తాలో తనిఖీలు, పట్టుబడ్డ అంతా రాష్ట్ర ముఠా సభ్యులు ముగ్గుర్నీ అదుపులో తీసుకున్న పోలీసులు

- "7 పోలీస్ స్టేషన్ పరిధిలో 77" ఫోన్లు చోరీ."25 లక్షల సొత్తు రికవరీ



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ మహానగరంలో సుమారు కోటికి పైగా ప్రజలు ఉన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరు విద్యావంతులు, ఆధునిక పరిజ్ఞానం ఉన్నవారు లక్షల్లో ఉన్నారనడానికి అతిశయోక్తి లేదు! అలాగే కూలీ నాలీ పని చేసుకోనే సామాన్యులు సైతం "స్మార్ట్ ఫోన్లు"వాడుతున్నారు. అదిగాక ప్రతి స్మార్ట్ ఫోన్ "ఆండ్రాయిడ్ ఫోన్లు"అందుబాటులోకి రావడంతో ప్రతి కోనుగోలు దారులు ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో సెల్ ఫోన్ల దొంగలు కొత్త తరహా మోసాలకు తేర లేపుతున్నారు. ఉపాధి ముసుగులో అంతరాష్ట్ర ముఠాలకు చెందిన కొంతమంది కేటుగాళ్లు నగరంలో కొన్ని ప్రాంతాలను పంచుకొని చోరీలకు పాల్పడుతున్నారు. నగరంలో ఉన్న యాభై కి పైగా పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజల నుంచి సెల్ ఫోన్స్ చోరీల ఫిర్యాదులు వెల్లువెత్తాయి. మరో విషయం ఏమిటంటే ప్రతీ సెల్ ఫోన్ సుమారు 50 వేల రూపాయల విలువ ఉండడంతో నేరాలు ఘోరాలు పెరిగిపోతున్నాయి. అలాగే స్మార్ట్ బాయ్స్ ముసుగులో స్మార్ట్ ఫోన్లకు "తెగ పడుతున్నాయి అంతరాష్ట్ర ముఠాలకు చెందిన యువత! సాగర పోలీస్ బాసులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదంటూ పలు కూడళ్లలో"నాఖ బంధి"న్నీ నిర్వహిస్తున్న పోలీసులు. ద్విచక్ర వాహనంపై వెళ్తూ సొమ్మసిల్లి రహదారి పై కుప్పకూలినట్లు నటిస్తారు. వెంటనే రహదారి పై వెళ్లే వాహనదారులు వారిని చూసి సహాయం చేసేందుకు వారి వద్దకు రాగానే వారి పాకెట్ లో నుండి సెల్ ఫోన్ అపహరించుకొని ఉడాయిస్తారు. బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్లో నిన్న మంగళవారం మధ్యాహ్నం వంటి గంటకు ఉత్తర మండలం బేగంపేట డివిజన్ ఏసిపి గోపాల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్తర మండలం పరిధిలో సెల్ ఫోన్స్ చోరీల ఫిర్యాదులు ఎక్కువ అవుతున్న సందర్భంగా నార్త్ జోన్ డిసిపీ రష్మీ పెరుమాళ్ ఆదేశాలు మేరకు "నాఖ బంధి"నిర్వహిస్తున్న సందర్భంల్లో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. అలాగే ఇవాళ రేపు కొత్త తరహా దొంగతనాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిన ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్న బోయిన్ పల్లి క్రైం పోలీసులు. వారిని విచారించిగ కళ్లు బైర్లు కమ్మే విషయాలు వెలుగులోకి వచ్చాయన్నారు ఏసిపి. వాహనదారులు, ప్రయాణికుల దృష్టిమరల్చి ఫోన్లను అపహరిస్తున్న అంతర్రాష్ట్ర ముఠా సభ్యులను బోయిన్ పల్లి పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుండి 25 లక్షలు విలువైన 77 ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు బేగంపేట ఏసిపి గోపాలకృష్ణమూర్తి తెలిపారు. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన గంటా చిన్న ఆటో డ్రైవర్ గా, ప్రధాన్ శ్రీకాంత్, ఆవుల గోపి రావులు వృత్తి రీత్యా కూలీలుగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. మరో నిందితుడు (రీసివర్)జాగిర్ పరారిలో ఉన్నాడు. జాగిర్నీ పట్టుకుంటే మరిన్ని వివరాలు తెలియాల్సి ఉందన్నారు. 2017లో హైదరాబాద్ నగరానికి వచ్చిన ప్రధాన నిందితుడు గంటా చిన్న దిల్ సుఖ్ నగర్ లో అపార్ట్మెంట్లో నివాసం ఉంటూ ఆటో డ్రైవర్గా విధులు నిర్వహిస్తున్నట్లు పోలీసులు విచారణలో వెల్లడైంది. అదే సమయంలో సెల్ ఫోన్ చూరీలకు పాల్పడే ముఠాతో సంబంధాలు ఏర్పరచుకొని వాళ్లకు సహాయకుడిగా ఉండేవాడని పోలీసులు పేర్కొన్నారు. అనంతరం ఒరిస్సాకు చెందిన శ్రీకాంత్, గోపి రావులతో కలిసి స్వయంగా సెల్ ఫోన్ దొంగతనాలు చేయడం అలవర్చుకున్నారు. గత కొన్నేళ్లుగా హైదరాబాదులోని మూడు కమిషనరేట్ల ఉన్న ఏడు పోలీస్ స్టేషన్లో పరిధిలో వాహనదారులు, ప్రయాణికుల నుండి సెల్ ఫోన్లు చోరీ చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. బోయిన్ పల్లిలో తాడ్బండ్ చౌరస్తా వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో ద్విచక్ర వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకుండా అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గుర్నీ అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా సెల్ ఫోన్ స్నాచర్లుగా తేలినట్లు ఏసిపి గోపాలకృష్ణమూర్తి తెలిపారు. ఇటీవల జరిగిన సెల్ ఫోన్ దొంగతనాలకు సంబంధించి సీసీ కెమెరాలు పరిశీలించిన అనంతరం ఈ ముగ్గురు అంతర్రాష్ట్ర ముఠా సభ్యులే సెల్ఫోన్ దొంగతనాలకు పాల్పడినట్లు నిర్ధారించిన బోయిన్ పల్లి పోలీసులు. అనంతరం క్రైం టీం నీ ప్రత్యేకంగా అభినందించారు ఏసిపి గోపాల కృష్ణమూర్తి. ఈ కార్యక్రమంలో బోయిన్ పల్లి ఇన్స్పెక్టర్ తిరుపతి రాజు, శివ శంకర్ (అడ్మిన్) ఎస్సై, డిఐ సర్దార్ నాయక్, డిఎస్ఐ తుల్జారాం, దాశరథ్, మురళి, మనోహర్ రెడ్డి, రాజేష్, శివ, శ్రీనివాస్, తులసి దాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్యాట్నీ నాలను పరిశీలించిన
# సిఇవో, సివిల్ మెంబర్

**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న నాలాలకు ఇక మహర్దశ ప్రారంభమైంది. ఈ మధ్యనే హైడ్రా కమీషనర్ రంగనాథన్ ఆదేశాలు మేరకు యంత్రాంగం బోర్డు పరిధిలో ఉన్న నాలాలను డ్రోన్ల ద్వారా పరిశీలించారు. మొత్తం నివేదికను ఉన్నతాధికారులకు అందజేసిన టెక్నికల్ సిబ్బంది. ఈ నేపథ్యంలో స్థానికులు ఇచ్చిన ఫిర్యాదుతో ప్యాట్నీ నాలా పై వెలిసిన అక్రమ నిర్మాణాలు తొలగించిన విషయం అందరికి తెలిసిందే! ఇదే విషయమై నిన్న మంగళవారం కంటోన్మెంట్ సీఈవో మధుకర్ నాయక్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదా ప్యాట్నీ నాలాను పరిశీలించారు. ప్యాట్నీ నాలా వద్ద జరుగుతున్న కూల్చివేతలను పర్యవేక్షించిన కంటోన్మెంట్ సీఈవో వీలైనంత త్వరగా నాలా ను పునరుద్ధరించాలని సూచించారు. కూల్చివేసిన వ్యర్థాలను (భవనాల శిథిలాలను)వెంటనే తొలగించి నాలా విస్తరణ త్వరగా చేపట్టాలని అధికారులకు సూచించారు. వ్యర్థాల తొలగింపు అనంతరం నాలా విస్తరణ చేసి రిటైనింగ్ వాల్ నిర్మించే అంశంపై పర్యవేక్షించినట్లు కంటోన్మెంట్ సీఈవో మధుకర్ నాయక్ తెలిపారు. ఆర్సీసీ రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం కావలసిన నిధులకు సంబంధించి కూడా చర్చించినట్లు పేర్కొన్నారు. నాలా విస్తరణ మూలంగా వర్షాకాలంలో ముంపు ప్రాంతాల ప్రజల సమస్య పరిష్కారమైనట్లేనని అన్నారు. ఈ



కార్యక్రమంలో బోర్డు హెల్త్ సూపరింటెండెంట్ దేవేందర్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ చౌహాన్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు. బిహెచ్ఈఎల్ కాలనీలో మొక్కలు నాటిన సిఇవో: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటలనే ఉద్దేశంతో "ఎక్ పెడమే మా కే నాం తో మొక్కను నాటాలని పిలుపునిచ్చారు కంటోన్మెంట్ సిఇవో మధుకర్ నాయక్. అలాగే జూబ్లీ బస్ స్టాండ్ పక్కనే ఉన్న పార్కులో ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని మొదటిసారిగా పికెట్ లోని అటల్ బిహారీ వాజపేయి గార్డెన్ లోని యోగ దినోత్సవం నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు



కంటోన్మెంట్ బోర్డు సీఈవో మధుకర్ నాయక్ తెలిపారు. అటల్ బిహారీ వాజపేయి గార్డెన్ (పికెట్) ను కంటోన్మెంట్ బోర్డ్ సిఇవో మధుకర్ నాయక్, నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్, కంటోన్మెంట్ చీఫ్ ఇంజనీర్ ఉమాశంకర్, వాటర్ డిపార్ట్మెంట్ సూపరింటెండెంట్ రాజ్ కుమార్, అసిస్టెంట్ ఇంజనీర్ దినేష్, హెల్త్ సూపరిండెంట్ దేవేందర్, హెల్త్ ఇన్స్పెక్టర్ మహేందర్, చౌహాన్ సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా యోగ దినోత్సవం రోజు కార్యక్రమ నిర్వహణలో తీసుకోవలసిన చర్యల పై సూచనలు చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంకి పికెట్ గార్డెన్ కు ప్రజలు, అధికారులు, నాయకులు అందరు హాజరుకావాలని సీఈఓ కోరారు.

## ఘనంగా ఎల్లమ్మ తల్లికి మొక్కులు చెల్లించిన భక్తులు

**దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆదాయం లెక్కింపు**




మెట్ పల్లి (ప్రశ్న న్యూస్) జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ మెట్ పల్లి మండలంలోని వెల్లుల్ల గ్రామం లోని శ్రీ ఎల్లమ్మ దేవాలయం లో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిన్న వివిధ సేవలు టికెట్స్ ద్వారా వచ్చిన ఆదాయం డెబ్బై రెండు వేల నాలుగు వందల నలుబై రెండు రూపాయలు వచ్చినది అమ్మవారి హుండీ లెక్కించగా వచ్చిన ఆదాయం పది వేల ఎనిమిది వందల తొంబై ఏడు రూపాయలు మొత్తం ఆదాయం 83339 ఎనబై మూడు వేల మూడు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మరియు మిశ్రమ వెండి 15 గ్రాములు వచ్చినది ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ వివిధ ఆలయాల దేవాదాయ శాఖ డిప్యుటేషన్ సిబ్బంది కల్వకుంట్ల అనిల్ రావు కూకట్ల రాజేందర్ గుంటుక కేశవ్ మేత బావయి మేత జామున పాల్గొన్నారు మరియు మెట్ పల్లి పోలీస్ శాఖ భక్తులకు ప్రయాణికులకు ట్రాఫిక్ సమస్య రాకుండా పర్యవేక్షించారు అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడం కోసం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు భక్తులకు ఏ లాంటి ఇబ్బంది లేకుండా దేవాలయం నిర్వహణ చేయనైనది అని దేవాలయ కార్యనిర్వహణ అధికారి కే.కాంత రెడ్డి తెలిపారు

## ఘనంగా అంతర్జాతీయ కరాటే దినోత్సవ వేడుకలు



మెట్ పల్లి (ప్రశ్న న్యూస్) జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండల కేంద్ర సమావేశ మందిరంలో అంతర్జాతీయ కరాటే దినోత్సవాన్ని జగిత్యాల జిల్లా చీఫ్ ఇన్స్ట్రక్టర్ పసునూరి అవినాష్ ఆధ్వర్యంలోని కరాటే విద్యార్థులతో ప్రపంచ కరాటే డే నీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరాటే దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు కరాటే కరాటే విన్యాసాలు చేసి అనంతరం కేక్ కట్ చేసి మిఠాయి పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెట్ పల్లి మండలం ఎంఈఓ మేకల చంద్రశేఖర్ ఇబ్రహీంపట్నం మండలం ఎంఈఓ బండారి మధు చేతుల మీదుగా కరాటే లోని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు విద్యార్థులు అందరికీ మెడల్స్ సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈఓ లు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులు నేపథ్యంలో తమని తాము కాపాడుకోవడానికి ప్రతి ఒక విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు చిన్ననాటి నుండే కరాటే శిక్షణ ఇప్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ అవినాష్ శివాని రోహిత్ రోషన్ విద్యార్థుల విద్యార్థులు పాల్గొన్నారు

# ఫెర్టిలైజర్ దుకాణాల దోపిడి.?

- కల్తీ విత్తనాలు, ఎరువులు మందుల పై రైతుల అయోమయం
- అంతంత మాత్రంగానే అధికారుల తనిఖీలు - రైతుల అమాయకత్వమే ఆసరా
- ప్రతి ఏట నిండా మునుగుతున్న రైతులు
- లక్షల నుండి కోట్లకు పడగలెత్తిన ఫెర్టిలైజర్ యజమానులు
- లైసెన్స్ ఒకరిది... నిర్వహణ మరొకరిది - ఇష్ట రీతిలో విచ్చలవిడిగా అమ్మకాలు
- అధికారుల బాధ్యతారాహిత్యం రైతుల పాలిట శాపం మా




**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్)** రైతు పండించినదే మనం తినలేము బ్రతకలేము అలాంటిది రైతునే మోసం చేస్తే మనం తినే ఆహారానికే తీవ్ర నష్టం ఏర్పడుతుంది. కొంతమంది మూరు?ల వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. బాధ్యతాలేని అధికారులు నామమాత్రము తనిఖీలు చేసి ఫర్టిలైజర్స్ కంపెనీలతో చేతులు కలిపి రైతులను నిలువ నా ముంచుతున్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడ చూసినా నకిలీ విత్తనాలు నకిలీ ఎరువులు దానికి తోడు బారెలు తీరిన లైన్ లతో రైతుల కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. వ్యవసాయదారుల నిర్లక్ష్యం ఒకపక్క నిలువునా బాధ్యతారహిత్యం రైతులకు ఆర్థిక ఇబ్బందులను ఆహార కొరతను తెచ్చిపెడుతున్నాయి. మంథని డివిజన్ లోనీ కొన్ని ఫెర్టిలైజర్ దుకాణాలు దోపిడీకి తెగబడ్డాయని అంతా ఇంతా కాదని కాసులే మార్గంగా దుకాణాలు విక్రయాలు జరుపుతున్నారని రైతు సంఘాలు చర్చించుకుంటున్నారు.కల్తీ విత్తనాలు,ఎరువులు పిచ్చుకారి మందుల పై రైతుల్లో అయోమయం నెలకొన్న పరిస్థితులు ఉన్నాయి.వర్ష కాలం ప్రారంభం కావడంతో రైతులు వ్యవసాయ పనులల్లో నిమగ్నమయ్యారు.దీంతో రైతులు పత్తి,వరి వేయడానికి ఇప్పటికే ఫెర్టిలేజర్ దుకాణాల్లో విత్తనాలు ,ఎరువులు కొనుగోలు చేశారు. ఏది కల్తీనో... ఏది నకిలివో... అయోమయ%శీ% చెందుతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం చుట్టం చూపుల అంతంత మాత్రంగానే తనిఖీలు చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వ్యవసాయ శాఖ అధికారులు ఫెర్టిలైజర్ కంపెనీలతో అంతర్గత ఒప్పందాలు చేసుకోవడం వలన పూర్తిస్థాయిలో తనిఖీలు చేయడం లేదని నకిలీ విత్తనాలు ఎరువులు మందులు సరఫరా అవుతున్న పట్టించుకోవడం లేదన్న ఆరోపణ వినిపిస్తున్నాయి. ముఖ్యంగా రైతుల యొక్క ఆర్థిక పరిస్థితినీ అమాయకత్వమే ఆసరాగా చేసుకొని ఫెర్టిలైజరు నిర్వాహకులు వ్యవహరిస్తున్నారు.ఇష్టం వచ్చినట్లు రైతులకు అవసరం లేకున్న ఎరువులు మందులను అంటా గట్టి రైతుల నెత్తిన శట గోపం పెట్టీ నిండా ముంచుతున్నారు. మోతాదుకు మించి మందులు వాడడం వల్ల భూమి లోని సారం దెబ్బతినడంతో పాటు పండించిన పంటలు తిన్నవారికి రోగాలు వస్తున్నాయని తెలిసి కూడా డబ్బుల సంపాదనే ధ్యేయంగా ఫెర్టిలైజర్ దుకాణాలు అడ్డుఅదుపు లేకుండా నిర్వహిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో ప్రతి ఏటా రైతులు ఆర్థికంగా నిండా మునుగుతున్నారు. ఫెర్టిలైజర్ యజమానులు లక్షల నుండి కోట్లకు పడగలెత్తుతున్నారు. షాపు లైసెన్స్ ఒకరిది, పేరు మీద ఉండడం నిర్వహణ మరొకరు నిర్వహించడం విశేషం.ఇదంతా అధికారులు కనుసన్నల్లోనే జరుగుతుందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పత్రికలలో కథనాలు వస్తేనే అధికారులు తనిఖీ చేయడం, ఆ తర్వాత మళ్ళీ కన్నెత్తి చూడకపోవడం ఏంటని చర్చించుకుంటున్నారు. ఇప్పటి వరకు అధికారులు తనిఖీ లు చెస్తే ఎక్కడ కూడా ఫెర్టిలైజర్ నిర్వాహకులు ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రకారం అతిక్రమించి అమ్మకాలు జరపలేదని చెప్పలేదు.ఎందుకంటే అధికారులే తనిఖీకి ముందు షాపు నిర్వహకులకు ముందస్తు సమాచారం ఇస్తున్నారనీ స్థానికంగా మాట్లాడుకోవడం విశేషం. ఆరుగాలం కష్ట పడ్డ చిన్న సన్నకారు రైతులకు మిగిలేది రెక్కల కష్టమేనని వ్యవసాయ శాఖ మంత్రి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అర్థం చేసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు నిఘా పెట్టే నియమ నిబంధనలు పాటించని షాపుల పై చర్యలు తీసుకొవాలనీ రైతులు సంఘాలు, ప్రజా సంఘాలు, రైతులు పలువురు కోరుతున్నారు.

### కాప్రా సర్కిల్ కార్యాలయంలో లంచం తీసుకుంటూ

# పట్టుబడిన చర్లపల్లి ఏఈ స్వరూప

కాప్రా ( ప్రశ్న న్యూస్) జిహెచ్ఎంసిలో ప్రతీ విభాగం నందు అవినీతి అక్రమాలు రాజమేలుతున్నాయి. కాప్రా సర్కిల్ పరిధిలో డిప్యూటీ కమిషనర్ జగన్ నిర్లక్ష్యంతో అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తూ లంచాలు ఇస్తేనే పనిచేస్తాం లేకుంటే లేదు అన్నట్లుగా మారింది పరిస్థితి. జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ కార్యాలయంలో రామ్ రెడ్డి అనే కాంట్రాక్టర్ నుంచి లక్ష 20 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.లంచం తీసుకుంటూ పట్టుబడిన చర్లపల్లి ఏఈ స్వరూప సదరు కాంట్రాక్టర్ బిల్లులు చెల్లించడానికి లక్ష 20 వేల రూపాయలు ఇవ్వాలని కాంట్రాక్టర్ ను ఒత్తిడి చేయడంతో కాప్రా మున్సిపల్ కార్యాలయం గేటు దాటేలోపు ఏ ఈ స్వరూప ను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకొని లక్ష 20 వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నారు.గతంలో కూడా ఏ ఈ స్వరూప పై కాంట్రాక్టర్లను లంచాల కోసం వేధింపులకు గురి చేసిందని ఆరోపణలు ఉన్నాయి. ఇదే కాకుండా కాప్రా సర్కిల్ పరిధిలో టౌన్ ప్లానింగ్ ఇతర విభాగాలలో లంచాలు ఇస్తేనే పనులు చేస్తున్నారని లేకుంటే కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.



# హనుమాన్ నగర్‌లో అన్ని సమస్యలే

**పట్టించుకోండి అని వేడుకుంటున్న హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్.**

**మేమున్నాం మీకేం బాధ అంటూ రంగంలోకి దిగిన ముద్దం నర్సింహా యాదవ్ అండ్ టీం**





**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** ఓల్డ్ బోయిన్ పల్లిలోని హనుమాన్ నగర్ లో గత కొన్ని సంవత్సరాలుగా నెలకొన్న మౌలిక సదుపాయాలు జటిలంగా మారడంతో తమకు అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్థానికులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ కు విన్నవించారు.అనంతరం డివిజన్ కార్పొరేటర్ నరసింహ యాదవ్ యుద్ధ ప్రాతిపదికన హనుమాన్ నగర్ ను సందర్శించి మౌలిక సమస్యల విషయంలో ఆరా తీస్తూ స్థానికులతో చర్చించారు. డ్రైనేజీ సమస్యతో పాటు చెత్తకుప్పలు వర్షపు నీరు కాలనీలో నుండి బయటకు వెళ్లే మార్గం,విద్యుత్ స్తంభాలా ఏర్పాటు తదితర సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. రాబోయే వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని సమస్యలు మరింత తీవ్రతరం కాకముందే పరిష్కరించాలని కోరారు. కుక్కల షెడ్డు తొలగింపుతో పాటు దుర్వాసన రావడం అపరిశుభ్రత పారిశుద్ధ్య నిర్వహణ లోపం మూలంగా దోమల వల్ల చిన్నారులకు విష జ్వరాలు వస్తున్నాయని విషయాన్ని కూడా కార్పొరేటర్ దృష్టికి తీసుకువెళ్లారు .

ఈ అంశాలను అధికారులతో మాట్లాడిన కార్పొరేటర్ నరసింహ యాదవ్ ఈ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించి హనుమాన్ నగర్ వాసులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. త్వరలోనే పాదయాత్ర చేసి హనుమాన్ నగర్ సమస్యల పారద్రోలే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పోచయ్య, సెక్రటరీ రవి, నరసింహ ,రాజు, జహంగీర్ రమేష్ గౌడ్ , మల్లేష్, డివిజన్ జనరల్ సెక్రెటరీ మేకల హరినాథ్, బోయిన్ పల్లి మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మన్నే ఉదయ్ యాదవ్, ఖదీర్, గురు యాదగిరి, శ్యామ్, మోహన్ మక్కాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన అధికారులు, ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఏఈ ఆశ, డిఈ అఖిల్,వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, వాటర్ వర్క్స్ మేనేజర్ తేజ, విద్యుత్ సిబ్బంది కృష్ణ, టౌన్ ప్లానింగ్ విభాగ అధికారి సచిన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

### బీసీ ఎజెండాతో

# కవిత దూకుడు

**- జులై 17న రైల్ రైకోకు పిలుపు!**

**- కేసులు, పోరాటాలకు సిద్ధమౌతున్న వైనం**



హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్) రాస్తారోకో అంటే పర్వాలేదు కానీ.. మరీ రైల్ రోకోలు అంటే చిన్న విషయం కాదు. రైళ్లకు అడ్డం పడితే పెద్ద కేసులు పెడతారు. ఆ కేసుల్నించి తప్పించుకోవడం అంత తేలిక కాదు. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిన సమయంలోనూ కేసులు పెట్టకుండా వదిలి పెట్టలేదు. ఆ కేసుల్లో ఇటీవల వరకూ కేసీఆర్ కూడా విచారణ ఎదుర్కోవాల్సింది. అయితే ఇప్పుడు జాగృతి అధ్యక్షురాలు కవిత ఏకంగా రైల్ రోకోలకు పిలుపునిచ్చారు. బీసీ సంఘాలన్ని.. బీసీలంతా జూలై పదిహేడో తేదీన రైల్ రోకో చేయాలని పిలుపునిచ్చారు. బీసీ ఎజెండాతో రాజకీయాలు చేయాలనుకుంటున్న కవిత బీసీ సంఘాలను ముందుకు తెస్తున్నారు. ఇటీవలే అమెరికా నుంచి తాను వచ్చిన సమయంలో బీసీ సంఘాల పేరుతోనే ఆహ్వానాలు ఏర్పాటు చేసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధదమవుతున్న సమయంలో మెదక్ లో బీసీ సంఘాలతో సమావేశం అయి ఈ మేరకు ఉద్యమ కార్యాచరణ ప్రకటించారు. పనిలో పనిగా బీసీ రిజర్వేషన్లు ఇవ్వకపోతే స్థానిక ఎన్నికలు జరగనివ్వబోమని కూడా సవాల్ చేశారు. కవిత పిలుపు బీఆర్ఎస్‌కు కూడా షాక్ లాంటిదే. బీఆర్ఎస్ పార్టీ నేతలు ముఖ్యమంత్రిని వ్యక్తిగతంగా దూషిస్తూ అదే రాజకీయం అనుకుంటున్నారు. కానీ కవిత మాత్రం ప్రజల్లోకి వెళ్లేందుకు.. ప్రజలతో ఉద్యమాలు చేయించేందుకు ప్లాన్ చేసుకుంటున్నారు. గతంలో జాగృతి తరపున కార్యక్రమాలు చేపట్టినా బీఆర్ఎస్ నేతలు కొంత మంది పాల్గొనేవారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు. పూర్తిగా జాగృతి క్యాడర్ తోనే అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇలాంటివి కవితకు.. బీఆర్ఎస్‌కకు మరింత దూరం పెంచాయని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. జులై 17న తలపెట్టిన కవిత రైల్ రోకో కార్యక్రమానికి ఎంత మేరకు మద్దతు లభిస్తుందో చూడాల్సిందే.

# ఎయిర్ పోర్టుల మూసివేత

**- ఇబ్బందుల్లో వేలాది మంది భారతీయులు**



పశ్చిమాసియా దేశాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. తమ గగనతలాలపై ఆంక్షలు విధించాయి. ఇరాన్–ఇజ్రాయిల్ మధ్య జరుగుతున్న భీకర యుద్ధమే దీనికి కారణం. దీంతో, వేలాది మంది ప్రయాణికులు ఆయా దేశాల్లో చిక్కుకుపోయారు. ఫ్లైట్ లు క్యాన్సిల్ అవుతుండటంతో వారంతా ఆందోళన చెందుతున్నారు. లెబనాన్, జోర్డాన్, ఇరాక్, ఈజిప్ట్ తదితర ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ఇక, ఇరాన్ తమ దేశంలోని ఖొమేనీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ ను తాత్కాలికంగా మూసేసింది. ఇజ్రాయిల్ కూడా అక్కడి బెన్ గురియన్ విమానాశ్రయాన్ని క్లోజ్ చేసింది. ఇది ఆ దేశానికి చాలా కీలకం. ఇప్పుడు మూతపడటంతో దాదాపు 50 వేల మంది ప్యాసింజర్లకు ప్రయాణం కష్టతరమైంది. లెబనాన్, జోర్డాన్ లో పరిస్థితి ఇంకా గందరగోళంగా మారింది. విమానాల రద్దు వల్ల అక్కడి నుంచి వేరే ప్రాంతాలకు ప్రజలకు వెళ్లలేకపోతున్నారు. అలాగే ఇతర దేశాల నుంచి లెబనాన్, జోర్డాన్ కు వెళ్ళడం ఇబ్బందిగా మారింది. మరోవైపు, భారత్ తో పాటు ఇతర దేశాలకు చెందిన వేలాది మంది ఇరాన్ లో చిక్కున్నారు. దీంతో, ఇండియన్స్ ను తిరిగి తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 100 మందితో కూడిన ఫస్ట్ బ్యాచ్ ను వెనక్కి రప్పిస్తోంది. ప్రస్తుతం ఇరాన్ లో దాదాపు 10 వేల మంది భారతీయులు ఉన్నట్టు తెలుస్తోంది. అందులో 6వేల మంది స్టూడెంట్స్ ఉన్నారని సమాచారం. గగనతలం మూసి ఉండటంతో వారిని భూమార్గం ద్వారా స్వదేశానికి తీసుకొస్తున్నారు. ఆర్మేనియా, తుర్క్ మెనిస్తాన్, అఫ్ఘానిస్థాన్ మీదుగా వాళ్లు భారత్ చేరుకోనున్నారు.

## ఖమేనీపై ప్రస్తుతానికి చర్యలుండవన్న ట్రంప్



**అమెరికా ప్రశ్నన్యూస్** ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ ఎక్కడ దాక్కున్నారో తమకు కచ్చితంగా తెలుసని, ఆయనో సులభమైన లక్ష్యమే అయినప్పటికీ ప్రస్తుతానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ట్రూత్ సోషల్ పేజీలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన తన సొంత సోషల్ మీడియా ట్రూత్‌లో పోస్టు చేశారు. పౌరులు లేదా అమెరికా సైనికులపై క్షిపణులతో దాడులు చేయవద్దని, తమ సహనం నశిస్తోందని ఆయన హెచ్చరించారు.ఇరాన్ బేషరతుగా లొంగిపోవాలని కూడా ట్రంప్ డిమాండ్ చేశారు. ఇరాన్ వద్ద మంచి స్కై ట్రాకర్లు, రక్షణ పరికరాలు ఉన్నప్పటికీ, వాటిని అమెరికా తయారుచేసిన వాటితో పోల్చలేమని, ఇరాన్ గగనతలంపై ఇప్పుడు తమకు పూర్తి నియంత్రణ ఉందని మరో పోస్టులో ట్రంప్ తెలిపారు. అంతకుముందు కెనడియన్ రాకీస్‌లో జరుగుతున్న గ్రూప్ ఆఫ్ సెవెన్ (జి7) సదస్సు నుంచి ట్రంప్ ఆగమేఘాలపై వాషింగ్టన్‌కు తిరిగి వచ్చారు. అయితే, ఇజ్రాయెల్–ఇరాన్ వివాదంతో తన నిష్క్రమణకు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. ఆ రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ కోసమే తాను వాషింగ్టన్‌కు వెళ్తున్నానని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ తప్పుగా చెప్పారని ట్రంప్ విమర్శించారు. తన పర్యటన ఉద్దేశం అంతకంటే చాలా పెద్దదని, త్వరలో వివరాలు వెల్లడిస్తానని తెలిపారు. ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య శుక్రవారం ప్రారంభమైన ఘర్షణలు మంగళవారం నాటికి ఐదో రోజుకు చేరుకున్నాయి. ఇరాన్ అణు కార్యక్రమాన్ని నిర్వీర్యం చేయడమే లక్ష్యమని ఇజ్రాయెల్ ప్రకటించడంతో ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588